RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 43 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | మంగళవారం 26-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి TELANGANA VANI TELUGU DAILY తెలుగు దినపత్రిక The Voice of Telangana R N I No. APTEL/2012/53127

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

హైదరాబాద్ మెట్రోకు

## భారీ ఊరట

**- రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్**



హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీసును పూర్తిగా స్వాధీనం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం .. ఆర్థికంగా బలోపేతం చేసేలా కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) మొత్తం రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే .రామకృష్ణారావు సమక్షంలో ఒప్పంద పత్రాలపై సోమవారం అధికారులు సంతకాలు చేశారు. ఈ రుణాన్ని 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక పద్ధతిలో చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రోలోని 100శాతం వాటా ప్రభుత్వానికి బదిలీ అయిందని చెప్పారు. "నగరంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది దేశ ఆర్థికాభివృద్ధికి హైదరాబాద్ నగరం కీలక చోదకశక్తిగా ఎదుగుతోంది

2లో..



## మహిళల ఆర్థిక అభివృద్ధి..

# ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత



- 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన
- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా పాలనకు శ్రీకారం చుట్టామన్న సీఎం
- మహిళలనే మహారాణులుగా గుర్తించి, గౌరవిస్తున్నామన్న రేవంత్
- మహిళ శక్తి సంఘానికి చిరునామా "ఇందిర స్త్రీ శక్తి భవన్"లు
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

**హైదరాబాద్** రాష్ట్రంలోని 8 వేల స్వయం సహాయక బృందాల గ్రామ సంఘం భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య సొంత చెల్లెళ్లను అన్నలు ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని ఆస్తిలో వాటా అడుగుతారనే కారణంతో సొంత చెల్లిని కూడా ఇంట్లో నుంచే పంపిస్తున్న సందర్భంలో కోటి మంది ఆడబిడ్డలను ఈ మంత్రివర్గం సొంత సోదరీ మణుల్లా భావించి వారికి చీర పెట్టే కార్యక్రమాన్ని వారిని ఆర్థికంగా నిలబెట్టే ప్రణాళికను రూపొందించిందన్నారు. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. 2034లోగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తమ మంత్రివర్గం తీసుకుంటుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అవసరమైన ప్రణాళికలు రచించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని

2లో..

## భూదాన్ స్కామ్‌లో

# పొలిటికల్ లింకులు.?

- ఈడీ విచారణకు హాజరైన సీనియర్ ఐఏఎస్
- ధరణి రిజిస్ట్రేషన్ల అక్రమాలపై ముమ్మర దర్యాప్తు



**హైదరాబాద్** తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తీవ్ర అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్ నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ గతంలోనే ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఇదివరకు 2024లోనే అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు పలుమార్లు సుదీర్ఘంగా ప్రశ్నించి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తాజాగా ఈ నెల 25న వ్యక్తిగతంగా విచారణకు రావాలంటూ ఈడీ సమన్లు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో మహేశ్వరం పరిధిలోని సుమారు 42 ఎకరాల విలువైన భూదాన్ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారనేది ప్రధాన ఆరోపణ. ఈ భూముల బదలాయింపు ప్రక్రియలో పెద్ద మొత్తంలో అక్రమంగా నిధులు, డబ్బు చేతులు మారినట్లు బలమైన ఆధారాలు లభించాయి. ముఖ్యంగా 22–ఎ (నిషేధిత భూముల జాబితా) లో ఉన్న ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేయించడం ద్వారా అమోయ్ కుమార్ భారీగా ఆర్థిక లబ్ధి పొందారని ఈడీ అనుమానిస్తోంది. నాడు ధరణి పోర్టల్ వేదికగా ఈ భూములకు సంబంధించి రాత్రికి రాత్రే మార్పులు చేర్పులు జరగడం, నిషేధిత జాబితాలోని భూములకు రిజిస్ట్రేషన్ పూర్తి కావడం

2లో..

## రైతులు పండించిన

# ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

## - వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్** రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. మద్దతు ధరలు ప్రకటించడమే తప్ప కేంద్రం రాష్ట్రంలో పంటను కొనుగోలు చేయడం లేదని, కనీసం 30 శాతం కూడా సేకరించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పెండింగ్ ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ఈ సందర్భంగా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపింది.

2లో..

## అట్టహాసంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

**- తొలి విడతలో 66 మందికి పురస్కారాలు**



**న్యూఢిల్లీ** దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ 'గణతంత్ర మండపం'లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 2026 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 131 పద్మ అవార్డులలో తొలి విడతగా 66 మంది గ్రహీతలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అత్యున్నత పౌర పురస్కారాలను అందజేశారు. ఈ ప్రతిష్టాత్మక సివిల్ ఇన్వెస్టిచర్ వేడుకలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్,

2లో..

## బెంగాల్‌లో అంకుశం సీన్లు

**- రౌడీలందర్నీ నిక్కర్లపై కొట్టుకుంటూ తీసుకెళ్తున్నారు**



**కోల్కతా** పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టించేలా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. హౌరా డాన్' గా చలామణి అవుతున్న రౌడీ షీటర్ ఆకాష్ సింగ్‌ను పోలీసులు అతడు భయానక వాతావరణం సృష్టించిన వీధుల్లోనే ఊరేగించారు. కేవలం లోదుస్తులతో, సంకెళ్లు వేసి అతడిని నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రౌడీయిజం చేస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో చెప్పేందుకే పోలీసులు ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఆకాష్ సింగ్ నేర చరిత్ర అత్యంత భయంకరమైనది. 2021లో హౌరాలో గ్యాంగ్ వార్ సమయంలో ఇతడు ఏకంగా పోలీసులపైనే తూటాల వర్షం కురిపించాడు. ఒకే ఘటనలో 20కి పైగా బాంబులు విసిరి ఆ ప్రాంతాన్ని యుద్ధభూమిగా మార్చేశాడు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న ఇతనిపై హత్యాయత్నం, దోపిడీ, అక్రమ ఆయుధాల సరఫరా వంటి అనేక కేసులు నమోదయ్యాయి. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ హౌరాలో తన సామ్రాజ్యాన్ని నిర్మించుకోవాలని ఇతడు ప్రయత్నించాడు. చాలా కాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న ఆకాష్ సింగ్‌ను ఈ నెల ఆరంభంలో ప్రత్యేక పోలీసు బృందాలు పక్కా ప్లాన్‌తో అదుపులోకి తీసుకున్నాయి. సాధారణంగా నేరగాళ్లను అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తారు. కానీ, ఆకాష్ సింగ్ పట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి, అలాగే ఇతర నేరగాళ్లకు ఒక గట్టి హెచ్చరిక పంపడానికి పోలీసులు పబ్లిక్ పరేడ్ నిర్వహించారు.ఒకప్పుడు ఏ వీధుల్లోనైతే తుపాకులు పట్టుకుని హల్చల్ చేశాడో, అదే వీధుల్లో ఆకాష్ సింగ్‌ను పోలీసులు అర్ధనగ్నంగా నడిపించారు. డాన్ అని పిలిపించుకున్న వ్యక్తి ప్రజల ముందు ఇలా నిలబడటం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. పోలీసుల ఈ చర్యతో హౌరాలో నేరగాళ్ల ప్రాబల్యం తగ్గుతుందని, సామాన్యులకు భద్రతా భావం కలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా పోలీసులు కేవలం ఆకాష్ సింగ్‌ను మాత్రమే

2లో..

## నీది మిషన్ మోడ్ కాదు..

# కమీషన్ మోడ్

## - రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు

- ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్ రావు
- రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన
- రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్



**హైదరాబాద్** తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం

2లో..

## డీఎస్సీలో అక్రమాలు.. జగన్ ఆరోపణలు

**- మెగా డీఎస్సీపై సీబీఐ విచారణకు జగన్ డిమాండ్**

**- భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు**



**అమరావతి** ఏపీ ప్రభుత్వం గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగార్థులను దగా చేసిందని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీరు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేదా ఉద్యోగార్థులను మోసం చేసిన దగా డీఎస్సీనా? అని జగన్ ప్రశ్నించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత ఎక్కడ ఉందని నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసి ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం

2లో..

RNI No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
మంగళవారం, మే 26, 2026

# పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తూ రైతులకు భరోసా అంటూ,బీజేపీ మోసపూరిత యాత్రలు చేస్తోంది

## – మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు రైతు ఘోస, బీజేపీ భరోసా, పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా. నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగింది. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదుతెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదుతెలంగాణ ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది.కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అదనంగా పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం అనుమతి ఇవ్వలేదురాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించింది.

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట

మెట్రో అనుసంధానం బలోపేతం వల్ల ట్రాఫిక్ తగ్గి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా రుణాన్ని రీఫైనాన్స్ చేసినందుకు సహకరించిన కేంద్రం, ఐఆర్ఎఫ్సీ, ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో సంస్థ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1, మూడు కారిడార్లలో 57 స్టేషన్లతో 69.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) కింద అభివృద్ధి చేసిన ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ నెట్‌వర్క్ ప్రస్తుతం ప్రతిరోజూ ఐదు లక్షలకు పైగా ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఈ రీఫైనాన్సింగ్, మెట్రో నెట్‌వర్క్‌ను కొత్త కారిడార్లలోకి విస్తరించడానికి, హైదరాబాద్ మహానగర అంతటా లాస్ట్–మైల్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలకు కూడా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఫైనాన్సింగ్‌లో ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజులు, కమిట్‌మెంట్ ఛార్జీలు లేదా ముందస్తు చెల్లింపు జరిమానాలు లేవని ఐఆర్ఎఫ్‌సి స్పష్టం చేసింది. ఐఆర్ఎఫ్‌సికి చెల్లించాల్సిన బకాయిలను తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బేషరతు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ, ఆర్బీఐ మద్దతు కలిగి డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు ఉన్నాయి.

## మహిళల ఆర్థిక అభివృద్ధి..ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. 29 నెలల్లో పది వేల కోట్ల రూపాయలకుపైగా మహిళలకు ఉచిత బస్సు కోసం ఆర్టీసీకి చెల్లించామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని గిట్టని వాళ్లు ప్రయత్నించారన్న రేవంత్ రెడ్డి.. ఆటో కార్మికులు, రిక్షా కార్మికులను రెచ్చగొట్టారన్నారు. అయినా సరే ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. చాలా మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారనే భావన కలుగుతున్న సమయంలో మహిళలను బస్సులకు యజమానులు చేయాలనే ఉద్దేశంతో వెయ్యి బస్సులను మహిళా సంఘాలు కొనుగోలు చేసి ఆర్టీసీకి ప్రతి నెలా రూ.70 వేల చొప్పున అద్దెకు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అందులో భాగంగా 553 బస్సులను ఇవాళ అంకితం చేయబోతున్నామన్నారు. మండలానికి ఒక బస్సు చొప్పున పరేడ్ గ్రౌండ్‌లో అందరూ ఒకచోట చేరి జూన్ ఐదో తేదీ సాయంత్రం బస్సుల ప్రారంభోత్సవం జరపాలని మంత్రివర్గం ఆలోచన చేస్తోందన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టును మహిళలకు ఇవ్వాలని భావిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రాల్లో మహిళలతో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయించామన్నారు. వీటి ద్వారా మహిళలు నెలకు రూ.4–5 లక్షలు సంపాదిస్తున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో వీలైనంత వరకు పెట్రోల్ బంకులకు స్థలాలు కేటాయించి ఆడబిడ్డలతో పెట్రోల్ బంకుల వ్యాపారం చేయించాలని నిర్ణయించామన్నారు.ప్రస్తుతం రూ.5 లక్షలు ఉన్న బ్యాంకు లింకేజ్‌లను రూ.10 లక్షలకు పెంచుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.60,472 కోట్లను మహిళలకు బ్యాంక్ లింకేజీలు ఇచ్చిందన్నారు. నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు అప్పులు చెల్లింపులో తొలి స్థానంలో ఉన్నాయని సీఎం కొనియాడారు.8500 ఐకేపీ కేంద్రాల్లో మహిళలు ధాన్యం కొనుగోలు చేస్తే.. రవాణా, మిల్లర్లతో సమస్యలు వస్తున్నాయన్నారు. భవిష్యత్తులో మహిళలే స్వయంగా రైస్ మిల్లులు కట్టుకునేలా రుణాలు ఇప్పిస్తామన్నారు. ధాన్యం నిల్వ చేయడానికి గోడౌన్లు కట్టుకోవడానికి స్థలాలు కూడా ఇస్తామన్నారు. లాజిస్టిక్ పార్కుల నిర్మాణానికి అవసరమైతే 100 ఎకరాల స్థలమైనా కేటాయిస్తామన్నారు. ప్రతి మండలంలో గోడౌన్ల నిర్మాణం, మిల్లుల ఏర్పాటుకు అనుగుణంగా 2–4 స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సీఎం సూచించారు. బ్యాంకులతో మాట్లాడి వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడానికి సహకారం అందిస్తామన్నారు.మహిళా సంఘాలే సూపర్ మార్కెట్లు ఏర్పాట్లు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున కార్పస్ ఫండ్ ఇస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి మహిళ ఇందులో కొంత పెట్టుబడి పెట్టి రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి సూపర్ బజార్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం పట్టణాల్లో అవసరమైన భూములను నామమాత్ర ధరకు 30 ఏళ్లకు లీజ్‌కు ఇవ్వాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సీఎం సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరెలను పంట పొలాల్లో పిట్టలను పారద్రోలడానికి వాడారని ఆడబిడ్డలకు తాము నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలోనే పట్టణాల్లోని ఆడబిడ్డలకు కూడా చీరలు పంచుతామన్నారు. గతంలో పాలపిట్ట రంగు చీర ఇస్తే ఇప్పుడు చిలక పచ్చ రంగు చీరలను ఇస్తున్నామన్నారు. చాలా మంది సొంత చెల్లెళ్లను ఇంట్లో నుంచి అన్నలు వెళ్లగొడుతున్నారు. ఈ మధ్యే రాజకీయాల్లో మీరు చూశారంటూ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రత్యర్థులపై సెటైర్లు వేశారు.

## ఆలయాల అభివృద్ధి కూటమితోనే సాధ్యం

### – బిజేపి జిల్లా మాజీ అద్యక్షుడు. కర్నాటి.ఎల్లారెడ్డి



**బ్రహ్మంగారి మఠం** ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనదని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర సోమవారం మఠం,జగన్మాత ఈశ్వరి దేవి అమ్మవారి మఠం, శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆయా మఠాల అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్యాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆలయాలలో భక్తులకు అన్ని రకాల సకల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సమృద్ధిగా నిధులను విడుదల చేసి పనులను శరవేగంగా చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి, పర్యటకుల సౌకర్యార్థ కోసం చేయవలసిన అభివృద్ధి పనుల కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రసాదం పథకం కింద నిధులను విడుదలకు చివరి దశలో ఉందన్నారు. వచ్చే రెండు నెలల్లో నిధులను విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రసాదం పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం రూపు రేఖలు మారిపోతాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండటంతోపాటు అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు వెళుతుందన్నారు ఏ రాష్ట్రంలో చూసిన కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఆయన వంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, కటూరు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## కంది కట్కూరు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల రూరల్ సిఐ



**రాజన్న సిరిసిల్ల** మే 25 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామం లోని కందివారి ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ మహా జాతర ఈ నెల 27 28 తేదీలలో ఉండగా సోమవారం రోజు సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ ఐ అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు భక్తులందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ టెంపుల్ నిర్వాహకులు కంది రాజిరెడ్డి కంది శ్రీనివాస్ రెడ్డి కంది లింగ రెడ్డి గుర్రం వెంకట్రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి కంది బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గణప సముద్రం రైతులను మాయమాటలతో ఏమార్చిన ఎం.ఎల్.ఏ.

**వనపర్తి** ఘనపురం మండల కేంద్రానికి సాగునీళ్లు అందించే కల్పతరువు లాంటి రిజర్వాయర్ ఉండాలని తలంచి అపరభగీరథునిలా కృషి చేసిన ఘనత నిరంజన్ రెడ్డి కి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. 600ఎకరాలు భూసేకరణ చేసి నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఎకరానికి 7లక్షల మాత్రమే ఇవ్వాల్సి ఉండగా నా రైతులు నష్టపోతారని ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఒప్పించి, మెప్పించి మూడు ఏండ్ల కిందటే 11.50లక్షలు ఇచ్చేటట్లుగా ఖరారు చేసిన రైతు పక్షపాతి గౌరవ నిరంజన్ రెడ్డి గారని అశోక్ కొనియాడారు. ఎన్నికల ముందు ఎం.ఎల్.ఏ అభ్యర్థి మేఘారెడ్డి,ఆయన అనుంగు ఆత్మీయ సోదరుడు ఇద్దరు అపూర్వ సహోదరులు ఓట్లు దండుకోవడానికి రైతుల దగ్గరకు వెళ్లి ఒక్క నెల ఆగండి ఎకరానికి 20లక్షలు ఇప్పిస్తామని ప్రగల్భాలు పలికి ఓట్లు దండుకుని మూడున్నరేండ్ల తర్వాత అచికబూచికలు చెప్పి అదే 12లక్షలు ఎకరానికి ఇప్పించి రైతులను దగా చేసిన దగాకోరులు అపూర్వ సహోదరులు అని అశోక్ ధ్వజమెత్తారు.సిగ్గు శరం ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకారానికి 20లక్షల నష్ట పరిహారం చెల్లించాలని అశోక్ రైతుల తరఫున డిమాండ్ చేశారు. చేతకాకుంటే మాకు చేతకాదు మమ్మల్ని క్షమించండి అని రైతులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు.

## బెంగాల్‌లో అంకుశం సీన్లు

కాకుండా, అతడి ముఠాకు చెందిన మరో నలుగురు సహచరులను కూడా ఇదే రీతిలో వీధుల్లో ఊరేగించారు. హౌరాలోని మలిపంచ్‌ఘరా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, పేలుళ్లకు పాల్పడిన ఆకాష్ సింగ్, సుమిత్ సింగ్, అంకిత్ సింగ్, మరో ఇద్దరు నేరస్థులను పోలీసులు వరుసగా నిలబెట్టి, అర్థనగ్నంగా నడిపించుకుంటూ తీసుకెళ్లారు. నేరస్థుల పట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టడానికి మరియు చట్టం ముందు ఎవరూ డాన్ కాదు అని నిరూపించడానికి హౌరా పోలీసులు ఈ సామూహిక పరేడ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. నేరం చేస్తే చట్టం ముందు మోకరిల్లక తప్పదు అనే సందేశాన్ని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. నేరగాళ్లను కేవలం జైలుకు పంపడమే కాకుండా, వారి సామాజిక ప్రతిష్ఠను దెబ్బతీయడం ద్వారా నేరాల సంఖ్యను తగ్గించవచ్చని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఊరేగింపుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు బెంగాల్ వ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి.

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్

కళ్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

"మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. "తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు.

ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ జాప్యం వల్ల వరి కుప్పలపైనే గుండెలు బాదుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు.ధాన్యాన్ని 'మిషన్ మోడ్'లో కొంటున్నామనే సీఎం వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఇది మిషన్ మోడ్ కాదు, పూర్తిగా 'కమీషన్ మోడ్' అని ఆరోపించారు. నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 45 రోజుల్లో రైతుబంధు నిధులు వేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి, 60 రోజులు గడిచినా వేయకుండా మాట తప్పారని, రేవంత్ రెడ్డి కేవలం ఒక "పేపర్ టైగర్" మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి తన ఢిల్లీ ట్రిప్పులను పక్కనబెట్టి, కళ్లాల్లో ఉన్న వడ్లను తరలించడానికి లారీల ట్రిప్పులను పెంచాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే, స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని స్పష్టం చేశారు. అలాగే వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

## డీఎస్సీలో అక్రమాలు.. జగన్ ఆరోపణలు

చేసి మళ్లీ కొత్త నోటిఫికేషన్ ఇచ్చారని దాన్ని పబ్లిసిటీ కోసం వాడుకున్నారని జగన్ ఆరోపించారు. పేపర్లు లీక్ చేయడం, డేటా డిలీట్ చేయడం, మెరిట్ లిస్ట్ మాయం చేయడం లాంటి పనుల ద్వారా ఉద్యోగార్థులకు ద్రోహం చేయలేదా? అని ప్రశ్నించారు.మీ సుపుత్రుడి శాఖలో లీకులతో సాగిన డార్క్ ఆపరేషన్‌ను ఎందుకు దాచి పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుణ్ని జగన్ ప్రశ్నించారు. మెగా డీఎస్సీ.. మెగా లీక్ మెగా అవినీతికి బాధ్యత వహిస్తూ లోకేశ్‌ను విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పించాలని వెంటనే సీబీఐ దర్యాప్తు కోరాలని డిమాండ్ చేశారు. పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు.

డీఎస్సీ పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఎస్ఈఆర్‌టీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందని జగన్ ప్రశ్నించారు. వివరాలను డేటా బేస్ నుంచి ఎందుకు తొలగించారు? మెరిట్ లిస్టులను ఎందుకు దాచిపెట్టారు? టాపర్ల వివరాలను ఎందుకు తొలగించారని ప్రశ్నలు గుప్పించారు.కలెక్టర్ ఆఫీసుల్లో ఎంపికైన వారి జాబితాలు పెట్టకుండా నేరుగా ఎంపికైన వారికే మెసేజ్‌లు ఎందుకు పంపించారని జగన్ ప్రశ్నించారు. రూ.15 లక్షలకు స్పోర్ట్స్ కోటా పోస్టులను అమ్ముకున్నారు అన్నట్టుగా జగన్ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఎప్పుడూ క్రీడా మైదానంలో అడుగుపెట్టని వాళ్లకు కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారి డీఎస్సీ ఎగ్జామ్ కన్వీనర్ అయినప్పటికీ అకస్మాత్తుగా టెట్ కన్వీనర్‌ను తొలగించి విద్యాశాఖలోని జాయింట్ కమిషనర్‌ను డీఎస్సీ కన్వీనర్‌గా ఎందుకు నియమించారని జగన్ ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏంటో చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలని జగన్ సూచించారు.

## తాగు నీటి కోసం బీఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్** ఎస్.ఆర్. నగర్ వాటర్ వర్క్ ఆఫీస్ ముందు బి.ఆర్.ఎస్. నాయకులు ధర్నా చేసారు. అమీర్పేట్ డివిజన్ లో నీటి కొరత ఉంది... వాటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. నీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వాటర్ వర్క్ అధికారులు... స్థానికులకు మాత్రం వాటర్ వదలడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ బి.ఆర్.ఎస్. శ్రేణులు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.

## భూదాన్ స్కామ్‌లో పొలిటికల్ లింకులు.?

ఆ వెంటనే కొత్త పాస్ పుస్తకాలు జారీ కావడం వంటి అంశాలపై అటు రాష్ట్ర పోలీసులు, ఇటు ఈడీ అధికారులు సంయుక్తంగా దృష్టి పెట్టారు.అమోయ్ కుమార్ హయాంలో జరిగిన సేల్ డీడ్లు 1209, 1212, 4594 లలో భారీ ఎత్తున నిబంధనల ఉల్లంఘనలు, అవకతవకలు జరిగాయని ఈడీ ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించింది. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తును తదుపరి దశకు తీసుకెళ్లేందుకు వీలుగా ఆయనను మరోసారి విచారిస్తూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే ఈ భూముల వ్యవహారం వెనుక కేవలం అధికారులే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొందరు కీలక పెద్దల హస్తం, పాత్ర కూడా ఉందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనాటి విచారణలో ఐఏఎస్ అధికారి నుంచి ఈడీ ఎలాంటి కీలక రహస్యాలు, రాజకీయ లీంకులను రాబట్టబోతోంది అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, ఐఏఎస్ వర్గాల్లో సస్పెన్స్‌గా మారింది.

## రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు తరలివెళ్లడంతో ఇక్కడ కొంత కొరత ఏర్పడిందని, అలాగే ఎండల కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష చేస్తున్నానని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామన్నారు. ఈ విషయంలో పార్టీలు రాజకీయం చేయడం తగదన్నారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు వల్ల యువతకు ఉపాధి లభించడమే కాకుండా నగర ప్రజల జీవన విధానం మెరుగవుతుందని చెప్పారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తున్నామని, చేపడుతున్న కార్యక్రమాలను వారికి వివరించారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ, ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నాయకులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పి. సుదర్శన్, జ్యోతి, నున్నా నాగేశ్వరరావు, మల్లు లక్ష్మి, సామినేని స్వరాజ్యం, ఎం. గోపాలరావుతో పాటు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సీపీఐ ప్రతినిధి బృందం సమావేశమైంది. సీపీఐ శాసన సభ్యుడు కూనమనేని సాంబశివ రావు నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిశారు. కార్మికులకు కనీస వేతనాల పెంపు నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని అన్నారు. కేంద్రం మొక్కజొన్న కొనుగోలు చేయడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతులు ఇబ్బందులు పడొద్దని మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం గారు, నాయకులు పశ్య పద్మ , ఈ. నరసింహ, చాడ వెంకట్ రెడ్డి, బాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.

## అట్టహాసంగా పద్మ అవార్డుల ప్రదానోత్సవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాష్ట్రపతి 2 పద్మ విభూషణ్, 6 పద్మ భూషణ్, 58 పద్మ శ్రీ అవార్డులను ప్రదానం చేశారు.పద్మ విభూషణ్ (మరణానంతరం): బాలీవుడ్ దిగ్గజ నటుడు, దివంగత ధర్మేంద్ర తరఫున ఆయన సతీమణి, ఎంపీ హేమమాలిని రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు.పద్మ భూషణ్: మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ అల్కా యాగ్నిక్ లు కళా రంగానికి చేసిన విశేష సేవలకు గాను పద్మ భూషణ్ అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకోవడం విశేషం. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## భానుడి భగ భగ...!



ప్రస్తుతం వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం నుంచే మండే ఎండలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపుతూ ఉష్ణోగ్రతలను భారీగా పెంచుతున్నాడు.ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం చాలా కష్టంగా మారుతోంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం భానుడు భగభగ మండుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా నమోదవుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు వుంటే ప్రస్తుతం 46, 47 డిగ్రీ లు చేరుతున్నాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.వాతావరణ శాఖ ప్రకారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ తదితర జిల్లాల్లో వడగాల్పులు కొనసాగనున్నాయి. హైదరాబాద్ నగరంలో కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.చిన్నపిల్లలు,వృద్ధులు,కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎండల ప్రభావంతీవ్రమైన ఎండల కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది.దీని వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వస్తాయి.కొన్నిసార్లు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం కూడా ఉంటుంది.రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతూ వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం నుంచే మండే ఎండలు, మధ్యాహ్న సమయంలో వీచే వేడి గాలులతో జనజీవనం అస్తవ్యస్తంగా మారుతోంది.వడగాల్పుల ప్రభావంతో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. మధ్యాహ్న సమయంలో రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు అలసట, తలనొప్పి, దాహం, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు గురవుతున్నారు. కొంతమంది వడదెబ్బ బారిన పడుతూ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఎండ వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. పశువులు, పక్షులు కూడా నీటి కోసం అల్లాడుతున్నాయి. చెరువులు ఎండిపోవడం, తాగునీటి సమస్యలు పెరగడం ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.పక్షులు,జంతువులు కూడా నీటి కోసం అల్లాడుతున్నాయి.చెరువులు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.భానుడి భగభగతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.పంటలకు తగినంత నీరు లేకపోవడం వల్ల దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.తెలంగాణలో నిన్న ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. రాష్ట్రంలోని దాదాపు 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ లో గరిష్టంగా 46.5 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత రికార్డవ్వగా, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఎండలు మండిపోయాయి. వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నిన్న ఒక్కరోజే సుమారు 22 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మునుపెన్నడూ లేని విధంగా మండిపోతున్నాయి.ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురుస్తోందా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వడగాల్పులు అతలాకుతలం చేస్తున్నాయి. రానున్న నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రత ఇలాగే కొనసాగుతుందని, కొన్ని జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు ఏకంగా 47 డిగ్రీల మార్కును తాకే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ముఖ్యంగా కూరగాయల పంటలు ఎండ వేడిని తట్టుకోలేక దెబ్బతింటున్నాయి.విద్యుత్ కోతలు కూడా రైతులకు మరింత భారంగా మారుతున్నాయి.ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుమధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలి.ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలి.తేలికపాటి, పలుచటి దుస్తులు ధరించాలి.చిన్నపిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ ఉపయోగించాలి.శరీరంలో నీటి శాతం తగ్గకుండా పండ్ల రసాలు తీసుకోవాలి.వేసవి తీవ్రత పెరగడానికి పర్యావరణ కాలుష్యం,చెట్ల నరికివేత కూడా ఒక కారణం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో ఉష్ణోగ్రతలను కొంతవరకు తగ్గించవచ్చు. నీటి వృథాను నివారించడం కూడా ఎంతో అవసరం.భానుడి భగభగతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్రకృతిని రక్షించడం, నీటిని ఆదా చేయడం, చెట్లను పెంచడం ద్వారా భవిష్యత్తులో ఎండల తీవ్రతను తగ్గించగలం. వేసవిలో అప్రమత్తతే ఆరోగ్య రక్షణకు మార్గం.వాతావరణ మార్పులు, చెట్ల నరికివేత కారణంగా ఎండల తీవ్రత పెరుగుతోందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో వడగాల్పుల ప్రభావాన్ని, వేసవి తాపాన్ని కొంతవరకు తగ్గించవచ్చని సూచిస్తున్నారు.వేసవి కాలంలో అప్రమత్తత, సరైన జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



వ్యాసకర్త
డా.మోటె చిరంజీవి,
సామాజికవేత్త,విశ్లేషకులు.
సెల్ : 9949194327.

# అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు మంచిది కాదు

**- ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి - హమాలీలు, లారీల కొరత నివారించాలి**

**- జిన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్**



**పటాన్ చెరు, మే 25, (తెలంగాణ వాణి రిపోర్టర్)** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వర్షాకాలం ఆరంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తుందని, అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని, వెంటనే కొనుగోళ్ళు ప్రారంభించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిన్నారం, సోలక్ పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల అంశంలో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు వివరించారు. కష్ట నష్టాలను ఎదుర్కొని ధాన్యం పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వస్తే, అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత 15 రోజులుగా కొనుగోలు చేయకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు కన్నీటి పర్యంత మయ్యారు. వర్షాలు ఎప్పుడు వస్తాయన్న భయాందోళనతో ప్రతిరోజు ధాన్యాన్ని కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల పాటు రాష్ట్రం లోని రైతాంగానికి స్వర్ణ యుగం నడిచిందని అన్నారు. రైతుకి రైతుబంధు, రైతు భీమా, సాగునీరు, పండించిన ప్రతి పంటకు మద్దతు ధర, సకాలంలో కొనుగోళ్లు చేయడంతో పాటు వెంటనే డబ్బులు సైతం డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో వ్యవసాయం అంతంత మాత్రమే ఉందని, పండించిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరో వారం రోజుల్లో రుతుపవనాలు ప్రారంభమయ్యే సమయం ఆసన్నమైనప్పటికిని.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు అలాగే ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు ప్రభుత్వానికి మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. రవాణా, హమాలీలు, గన్ని బ్యాగుల కొరత పేరుతో రైతులను ఇబ్బందులకు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రోజు నుండే ధాన్య కొనుగోలు చేపట్టాలని జిల్లా పౌరసరఫల శాఖ అధికారికి ఫోన్ లో సూచించారు. రాబోయే రెండు రోజుల్లో నియోజకవర్గంలో రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయడంతో పాటు.. ఇందుకు సంబంధించిన డబ్బులు సైతం డిపాజిట్ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 80 శాతం మొక్క జొన్న కొనుగోలు పూర్తి: కలెక్టర్ చిత్ర మిశ్రా

**- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.**

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు**




**కరీంనగర్:మే 25(తెలంగాణ వాణి ప్రతినిది)** జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోం దని,ఇప్పటివరకు 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.మరో వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఏడు కేంద్రాల ద్వారా 560 మంది రైతుల నుంచి రెండు లక్షల 10 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు.మరో లక్ష క్వింటాళ్ల వరకు మొక్కజొన్న కొనుగోళ్లకు వచ్చే అవకాశం ఉందని వివరించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని,చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.జిల్లాలో గన్ని బ్యాగు లు,హమాలీల కొరత లేకుం డా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మార్క్‌ఫెడ్ అధికా రులతో సమన్వయం చేసు కుంటూ కొనుగోళ్లను ప్రశాం తంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.కరీంనగర్ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 18 వేల క్వింటా ళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు.కేవలం 20 రోజుల్లోనే 36 వేల బ్యాగులను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ద

మే 31 నాటికి జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.కొనుగోలు చేసిన మొక్కజొన్నను గోదాముల్లో భద్రపరుస్తూ,రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు.జిల్లాలోని ఏడు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్ద ని,చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.కొనుగోలు చేసిన మొక్కజొన్నను భద్రపరిచేందుకు తగినంత స్టోరేజ్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు.ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చేయవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రతిరోజు 15 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు.

## మల్లన్న జాతరలో పాల్గొన్న గూడెం మహిపాల్ రెడ్డి





**తెల్లాపూర్ మే 25 (తెలంగాణ వాణి ప్రతినిధి)** తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో
ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన సీనియర్ నాయకులు సోమిరెడ్డి, చిట్టి ఉమేష్, రామోహన్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, నర్సింహ, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలి.

**- టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**



**తల్లాడ, మే 25 (తెలంగాణ వాణి):** గ్రామ అభివృద్ధిలో పాటుపడే' గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ మహిళల అభివృద్ధిలోక్రియాశీలక పాత్ర పోషిస్తున్న మహిళలను చైతన్యవంతం చేసేడ్వాక్రా సంఘాల గ్రామ దీపికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాలుగో రోజు సోమవారం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న దీక్షాశివరాన్ని తల్లాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం తెలియజేసి వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయటంజరిగింది ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు. మాట్లాడుతూఅతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని వారి యొక్క శ్రమ ని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాలుగో రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం వారి శ్రమని గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని హెల్త్ పాలసీలు అమలు చేయాలని సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20000 మంజూరు చేయాలని గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంతవరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు ఉద్యమించాలని ఆ ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జునరావ్,ధూపాటి భద్రరాజు, తెలుగుదేశం పార్టీ బిల్లుపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు నారపోగు ప్రసాద్ బాబు, గొల్లగూడెం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లనాగయ్య,గ్రామ దీపి కుల మండల అధ్యక్షురాలు డి సుజాత, ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయలక్ష్మి ,కోశాధికారి సిహెచ్ కళావతి, ఉపాధ్యక్షురాలు కే విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి ఎన్ అనసూయ, పి నాగ ప్రసన్న, కె వెంకట కృష్ణమ్మ ,ఆమని, జయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

**- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- కాంగ్రెస్ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాల్లో పాల్గొన్న కొత్వాల**



**పాల్వంచ, మే 25 (తెలంగాణ వాణి)** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారంతో ప్రజలకు వివరించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ పరిధిలోని 36వ డివిజన్ గట్టాయిగూడెంలో, 9వ డివిజన్ పెటచెర్వులో కాంగ్రెస్ పార్టీ డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొత్వాల తోపాటు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, ఇందిరమ్మ గృహాల నిర్మాణం, 4 లక్షల రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నరకం ధాన్యంపై క్వింటాకు 500 రూపాయలు బోనస్, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2 లక్షల మందికి ఫింక్షన్లు పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని, ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, చరపా శాంతా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, కోండం వెంకన్న గౌడ్, పి.నరహరి, భట్టు మురళి, మహీపతి రామలింగం, పైడిపల్లి మహేష్, గుర్రం వెంకటరత్నం, వీర కుమార్, చరపా పాపారావు, కాపా శ్రీను, రేనాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి'దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్:మే 25 (తెలంగాణ వాణి)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయి లో పరిశీలించి పరిష్కరిం చాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరే ట్ ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖా స్తులు స్వీకరించారు.మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.కొన్ని దరఖా స్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటి ని అధికారులకు బదిలీ చేశారు.త్వరితగతిన దరఖా స్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించా రు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాలి

**- వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్**



హనుమకొండ మే 25, (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రజా సమస్యలకు ప్రజా ఫిర్యాదులపై అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రతి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదులను కార్యక్రమంలో కమిషనరేట్ నలుమూలల నుండి ఫిర్యాదుదారులు తమ సమస్యల ను పోలీస్ కమిషనర్ కి స్వయంగా తెలియజేశారు. సమస్యలను విన్న పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 6 ఫిర్యాదులను సేకరించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, తదితర విషయాలు ఉన్నట్లు సీపీ తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా అసంఘిక కార్యక లాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న o91 8712685257 నంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మొలంగూర్ లో విక్టరీ డే సంబురాలు



శంకరపట్నం:మే 25 (తెలంగాణ వాణి) మొలంగూ ర్ లో విక్టరీ డే సందర్భంగా కరీంనగర్ జిల్లా లో స్వేరోస్ సంబరాలు 25 మే 2014 మాలావత్ పూర్ణ సాధన పల్లి ఆనంద్ ఎవరెస్టు శిఖరం పై బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటంతో పాటు స్వేరోస్ జెండా,జాతీయ జెండా పెట్టినారు.అగ్గిపెట్టె కొనడానికి ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఎవరెస్టు శిఖరం అధిరోహించి చరిత్ర సృష్టించిన గిరిజన బిడ్డ మాలవత్ పూర్ణ,సాధన పల్లి ఆనంద్ ను గుర్తు చేసుకుంటుస్వేరో ఫౌండర్ చైర్మన్ జ్ఞాన యోధ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాలలో విద్యా విప్లవం గురించి ఎంద రో డాక్టర్లను ఇంజనీర్లను ఎన్నో రంగాలలో విద్యార్థుల ను స్థిరపడేలా చేసినందుకు ఆయన సేవలు గుర్తు చేసు కుంటూ స్వేరోలు సంబరాలు చేసుకున్న వారిలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జెట్టి అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ స్వేరోకోర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ఎర్ర ప్రదీప్, టిటిసి మాజీ అధ్యక్షులు గొర్రె చిరంజీవి రాష్ట్ర కోకన్వీనర్ గడప రాజు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి గ్రామ శాఖ అధ్యక్షులు రోహిత్ స్వేరో అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన విజేతల వివరాలు




కొత్తగూడెం, మే 25 (తెలంగాణ వాణి) కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ ఐటిఐ ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్ పోటీల లో పాల్గొనదలిచిన జిల్లా నలుమూలల నుంచి 92 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సిఐ ఇంద్రసేనారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంబేద్కర్ ఐటిఐ డైరెక్టర్ కే.వెలన్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్ గోపికృష్ణ , ట్రెజరర్ రంజిత్ రాజు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి జ్యోత్స్న , ఆర్బిటర్స్ అన్వర్ మరియు బిశ్వజిత్ కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ చెస్ క్రీడ వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి లాజికల్ థింకింగ్ క్యాలిక్యులేషన్స్ పేషెన్సీ అభివృద్ధి చెంది వారు విద్యారంగంలోనూ, వారి భవిష్యత్తులో మంచి విజయాలను సాధిస్తారని తెలిపారు. అంబేద్కర్ ఐటిఐ డైరెక్టర్ వేలన్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా చెస్ పోటీలు నిర్వహించడానికి అంబేద్కర్ ఐటిఐ ముందు ఉంటుందని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్. గోపికృష్ణ మాట్లాడుతూ వచ్చే నెలలో అండర్ 13 మరియు అండర్ 15 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలు ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలు వివరాలు అండర్ 9 గర్ల్స్. వి భాగంలో మొదటి స్థానం ఏ ఆర్నాధన్వి, మహిషా, గాయత్రి, బాలురవి భాగంలో మొదటి స్థానం విహాన్, హితేష్, అండర్ 17 బాలికల విభాగంలో మొదటి స్థానం జి. హర్షిత, 2.అద్వైత ప్రదీక్ష. బాలుర విభాగంలో మొదటి స్థానం బి తనీష్, 2.నిహాల్ కార్తికేయన్. గెలుపొంది రాష్ట్రస్థాయికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు అని చెస్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ గోపికృష్ణ తెలిపారు.

# నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**- కలెక్టర్ తీరుపై త్వరలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, కమిషనర్లకు ఫిర్యాదు. - జర్నలిస్టులందరికీ ఈ నెలలోపే అక్రిడేషన్ జారీ పూర్తి చేయాలి**

**- జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ - జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన అనంతరం అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం అందజేత**



**పెద్దపల్లి మే 25 (తెలంగాణ వాణి)** ఏ పేపర్లో అయినా పనిచేసే నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమ సంఘం జె ఎస్ ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో వివిధ పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులు సోమ వారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రానికి సంబంధించి అడిషనల్ కలెక్టర్ డిపిఆర్ఓ కు ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. అందుకు భిన్నంగా పెద్దపల్లి జిల్లాలో అక్రిడేషన్ కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు అన్ని పత్రికలకు సంబంధించిన 187 మంది జర్నలిస్టులను గుర్తించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి సంతకాలతో కూడిన జాబితాను కలెక్టర్కు అందవేశారని తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్ తన సొంత పరిశీలనలో కొంతమంది ఇతర ఉపాధి పనులు చేస్తున్నారని, కొన్ని పత్రికలకు సర్కులేషన్ లేదని, కొంతమంది విలేకరులు కాదనే కారణాలు చూపిస్తూ 34 మంది జర్నలిస్టులను పెండింగ్లో ఉంచారని తెలిపారు. వారిలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు తెలియ కుండానే ఇన్చార్జి డిపిఆర్ఓ నేరుగా సమాచార శాఖ కమిషనర్ కు పంపించి కేవలం 138 మాత్రమే అక్రిడేషన్ కార్డులు జారీ చేశారని తెలిపారు. వీరిలో కొంతమంది నేర ప్రవృత్తి కలిగిన వారు, ఇతర ఉద్యోగాలు చేస్తున్న వారు, కొంతమంది పత్రికల యజమానులు రాజకీయ నేపథ్యం కలిగిన వారు అనర్హులకు అక్రిడేషన్లు ఇచ్చారని విమర్శించారు. ఇదే విషయంపై త్వరలోనే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లుగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా వెంటనే స్పందించి అనరులైన జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లను తొలగించాలని, పెండింగ్ లో ఉన్న వారిలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న అన్ని పత్రికలకు సంబంధించిన నిజమైన వర్కింగ్ జన్మిస్తులకు ఈ నెలలోపు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### నిజమైన జర్నలిస్టులకు అన్యాయం

### జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్

పెద్దపెల్లి జిల్లాలో ప్రతిసారి అక్రిడేషన్ విషయంలో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో డీలర్లు వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులకు అక్రిడేషన్లు ఇచ్చారని వారిని గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. 24 గంటలు రాత్రి పగలు వార్తలు కవర్ చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న చిన్న పత్రిక లు పెద్ద పత్రికలు అనే తేడా లేకుండా నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చిన్న పత్రికల్లో పని చేసే నిజమైన అన్యాయం జరగకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య దర్శులు కన్నూరి రాజు, వడ్నాల లత,జాతీయ కమిటీ సభ్యులు సభ్యత్వం లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని రఘు,జిల్లా ఉపాధ్య క్షులు రాజు కుమార్,జిల్లా ప్రచార కార్యదర్శి అనిల్,జిల్లా కోశాధికారి వోమేష్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సుమన్ టీవీ కరస్పాండెంట్ జేఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లావణ్య రెడ్డి జిల్లా కమిటీకి మద్దతుగా పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు మహిళలందరికీ ఇవ్వాలి

**- ఇందిరమ్మ చీరల ఆన్లైన్ డెమోలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం, మే 25 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పథకం మొదటి విడత డ్వాక్రా గ్రూప్ మహిళలకె అనటం సరికాదని, 18 నుండి 60 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత తెలంగాణ ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు దాటిన వారందరికీ ఇచ్చే వారిని అదేవిధంగా ఇందిరమ్మ చీరలు కూడా అలాగే ఇవ్వాలని మహిళలందరూ డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చీరలు విడతల వారిగా కాకుండా అందరికీ ఒకేసారి ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. సిఓ ఉపేందర్, ఆర్పి కవిత, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, మేయర్ మూడ్ గణేష్**




కొత్తగూడెం, మే 25 (తెలంగాణ వాణి) కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీ బ్యాడ్మింటన్ క్లబ్ వేదికగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ముగిశాయి. విజేతలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మోడు గణేష్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాడ్మింటన్ క్రీడ పట్ల యువత ఆసక్తి చూపుతుండటం సంతోషకరమన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. టోర్నీ నిర్వాహకులు ఇలాంటి పోటీలను మరిన్ని జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యూసుఫ్, విజయకుమార్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్, ట్రెజరర్ కె. రమేష్, ప్రోగ్రామ్ చైర్మన్ గోనేల నాని, కమిటీ సభ్యులు జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సింగరేణి సమ్మర్ కోచింగ్ క్యాంప్

**- చిన్నారులకు క్రీడా సామగ్రి, కోచ్‌లకు ప్రోత్సాహకాలు**



కొత్తగూడెం సింగరేణి మే 25 (తెలంగాణ వాణి) సింగరేణి కొత్తగూడెం ఏరియా వెల్ఫేర్, పర్సనల్ అండ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుంచి నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ సోమవారం విజయవంతంగా ముగిసింది. 25 రోజుల పాటు కొనసాగిన ఈ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన కోచ్‌లతో రామవరం, 3 ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్, రుద్రంపూర్ ఢ గౌతంపూర్, పీవీఎన్ఆర్ కాలనీ సత్తుపల్లిల్లో ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, హాకీ, కిక్ బాక్సింగ్ వంటి క్రీడల్లో ఎంతో మంది పిల్లలు శిక్షణ తీసుకున్నారని తెలిపారు.చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని, అవి ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యంతో క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరాలని చిన్నారులను ఆకాంక్షించారు. ఇక్కడ చాలా మంది పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి ఉందని, వారందరికీ తగిన చేయూత, ప్రోత్సాహాన్ని సింగరేణి అందిస్తుందని జీఎం హామీ ఇచ్చారు.అనంతరం క్యాంప్‌లో పాల్గొన్న చిన్నారులకు టీషర్ట్, షార్ట్‌లు పంపిణీ చేయగా, కోచ్‌లకు ప్రోత్సాహక చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డీవైపీఎం హరీష్, సీనియర్ పీవో మజ్జి మురళి, ఐ ఎన్ టీ యూ సీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ క్యాప్టెన్ బన్ను, కోఆర్డినేటర్ సాగర్, ఇతర అధికారులు, కోచ్‌లు, పిల్లలు పాల్గొన్నారు.

## హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాల పాత వీడి భాగాలు బహిరంగ వేలం




**కొత్తగూడెం, మే 25 (తెలంగాణ వాణి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ నెల 30న పోలీస్ వాహనాలకు సంబంధించిన పాత టైర్లు, పాత బ్యాటరీలు, వాహన విడిభాగాలను హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఏంటీఓ) ఆఫ్ పోలీస్ ఓ.సుధాకర్ రావు ప్రకటనలో తెలిపారు. వేలంపేటలో పాల్గొనడానికి ఆసక్తిగల ఉన్న వారు ఈ నెల 30న ఉదయం 9:00 గంటలకు హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకోవాలని సూచించారు.

# ఏపీఐఐసి, బడా కంపెనీలు మాకొద్దు

**- మా భూములకు పట్టాలు ఇవ్వండి..రైతులు**

**- రైతుల భూములు దొడ్డిదారిన లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర....**

ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో రామచంద్రాపురం గ్రామపంచాయతీలో 318 ఎకరాలు పైచిలుకుల భూములను ప్రభుత్వం దొడ్డిదారుల లాక్కునేందుకు కుట్ర పన్నిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు ఆరోపించారు, గత మూడు నెలలుగా ఈ భూములను ఆన్లైన్లోని తొలగిస్తూ సర్వే నెంబర్లు మార్పు చేస్తూ రైతులకు కూడా తెలియకుండా గందరగోళ పరుస్తూ క్వాంటం వ్యాలీ, ఓటిఇ పార్క్, ఏపీఐఐసి ఇలాంటి బడా కంపెనీలకు భూములు కట్టబెట్టేందుకు గుట్టుసప్పుడు కాకుండా ఆదివారం సాయంత్రం టెంట్లు వేసి శంకుస్థాపనలు చేసేందుకు ప్రయత్నం చేయగా అర్ధరాత్రి నుంచి రైతులు అడ్డుకొని అక్కడకు వచ్చిన అధికారులను రైతులను తరిమారు, సోమవారం ఉదయం ఆగ్రహించిన రైతులు అధికారుల తీరుతో విసిగిపోయి భద్రాచలం జాతీయ రహదారిపై నిరసనకు దిగవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు, పంట పొలాలను పార్కులు పెట్టి ప్రజల జీవితాలను చిన్నబిన్నం చేసేందుకు కూటమి ప్రభుత్వం చూస్తుందని అన్నారు, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని తక్షణమే సాగు చేసుకున్న రైతులకు పట్టాలు అందజేయాలని, పార్కుల పేరుతో కంపెనీల పేరుతో రైతుల భూములు లాక్కోవడం నిలిపివేయాలని లేని పక్షంలో రైతులంతా ఆందోళన చేయవలసిన పరిస్థితి ప్రభుత్వం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు, స్థానిక ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలని పేదల తరపున నిలబడాల్సిన ఎమ్మెల్యే పేద రైతుల భూముల్లో గుర్తు చప్పుడు కాకుండా ఈ రకంగా శంకుస్థాపన చేయటం సరైన తీరుగాదని ఎమ్మెల్యేకి సూచించారు, ఎంపీ ఇంత జరుగుతున్న నోరు మెదపకుండా విజయవాడ నగరంలో కూర్చొని ఉండటం కాదు స్థానిక ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు తెలుసుకొని సమస్య పరిష్కరించాలని ఎంపీకి హితవుపలికారు, తక్షణమే భూ సమస్యపై స్పష్టమైన హామీని అధికారులు ఇవ్వకపోతే రేపటి నుంచి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా జెట్టి వెంకటేశ్వర్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సిహెచ్ సుధాకర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ అమ్మిరెడ్డి, భూముల కోల్పోతున్న రైతుల సమన్వయ కమిటీ కన్వీనర్ వేములకొండ సాంబశివరావు,మాదాసు శ్రీనివాస్ రావు బండి వెంకటేశ్వర్లు చిట్టిమాద చిన్నసత్యం, వేములకొండ నరేష్, బండి వెంకటేశ్వరావు శ్రీనివాసరావు సురేష్ షేక్ శ్రీనివాసరావు కొప్పెర నాగేశ్వరరావు తుళ్లూరు లక్ష్మయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ల నిరసన

**సికింద్రాబాద్..** గాంధీ ఆస్పత్రిలో జూనియర్ వైద్యులు నిరసనకు దిగారు.నిన్న రాత్రి ఏ ఏం సి లో విధుల్లో ఉన్న పీజీ మొదటి సంవత్సరం విద్యార్థి శివశంకర్ పై రోగి బంధువులు దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధులు బహిష్కరించారు. నిన్న రాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని, రోగి బంధువులు తమ పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే వైద్యుల పై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ప్రతినిత్యం వైద్యులపై ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్న ప్రభుత్వంలో చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల ప్రాణాలు కాపాడే వైద్యులకు సరైన భద్రత లేదని, రక్షణ కరువైందని ఇప్పటికైనా ప్రభుత్వం వైద్యుల రక్షణ నిమిత్తం ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సూపరింటెంట్ కార్యాలయంలో జూనియర్ వైద్యులతో డి.ఎం.ఈ సమావేశమై ఈ ఘటనపై చర్చించారు

# బద్వేల్‌లో మహానాడును విజయవంతం చేస్తాం

**బద్వేలు** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం లో ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని అన్ని మండలలో 12 క్లస్టర్ పరిధిలో ఈ నెల 27, 28 తేదీలలో వర్చువల్ లో మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు, కుటుంబ సాధికార సారథులు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ గారి అభిమానులు మరియు ప్రజలు వేలాదిగా హాజరై, మహానాడు కార్యక్రమని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

# లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ పై కలెక్టర్కు ఫిర్యాదు..

- కోర్టు ఆదేశాలను భేఖాతార్ చేస్తు గిరిజనులను వేధింపులు
- గట్టుమల్ల సీలింగ్ భూముల్లో ఆదివాసీలకు ఆటంకం కలిగిస్తున్న అధికార యంత్రాంగం
- ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తహసిల్దార్



**లక్ష్మీదేవిపల్లి, మే 25 (తెలంగాణ వాణి)** కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ గిరిజనులను వేధిస్తున్న లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్‌పై సోమవారం జిల్లాకలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని గట్టుమల్లలోని ప్రభుత్వ సీలింగ్ భూముల్లో ఆదివాసీల సాగుకు ఆటంకం కలిగిస్తున్న రాజకీయ నాయకుల అండదండలతో ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. హైకోర్టు, ఏజెన్సీ కోర్టుల ఆదేశాలు ఉన్నా ఖాతరు చేయడం లేదని బాధిత పట్టా రైతులు, గిరిజనుల ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ సీలింగ్ భూములకు సంబంధించిన వివాదంలో స్థానిక లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ వ్యవహారశైలిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. న్యాయస్థానాల స్పష్టమైన ఉత్తర్వులు ఉన్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ తహసీల్దార్ ఏకపక్షంగావ్యవహరిస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 112, 113, 114, 115, 116 లోని 72 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిరుపేద, నిరుద్యోగ గిరిజనులైన 24 మంది ఆదివాసీలకు పట్టాలు జారీ చేసి, పంచనామా నిర్వహించి స్వాధీనపరిచిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.నాటి నుండి నేటి వరకు ఆయా భూముల్లో సదరు పట్టాదారులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ భూములకు సంబంధించి గౌరవ తెలంగాణ హైకోర్టు ( డబ్ల్యూ పి నెంబర్ .6423 ఆఫ్ 2026), కొత్తగూడెం గౌరవ ఏజెన్సీ డివిజనల్ అధికారి వారి కోర్టు ( ఎల్ టి ఆర్ కేసు నెం. 15/2016/ ఎల్ డి పి), భద్రాచలం గౌరవ ప్రభుత్వ అదనపు ఏజెంట్ వారి కోర్టులు ( సిఎంఎ నెం. 29/2018 అండ్ సిఎంఎ నెం. 4/2018 టు సిఎంఎ చీ.11/2017) గిరిజన పట్టా రైతులకు అనుకూలంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు.సదరు భూములపై గాని, పట్టాదారులపై గాని ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోరాదని కోర్టులు స్పష్టం చేశాయని వివరించారు. అయినప్పటికీ, గట్టుమల్ల గ్రామానికి చెందిన ముగ్గురు నాన్-ట్రైబల్స్ గా ఉన్న చెరుకుమల్లి కృష్ణ, చెరుకుమల్లి వెంకట నర్సయ్య, చెరుకుమల్లి చిన్న నాగేశ్వరరావులకు అధికార పార్టీకి చెందిన కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నకిలీ పత్రాలను సృష్టించారని బాధితులు ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి మండల తహసీల్దార్ వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో.. సదరు సాగు భూములను సర్వే చేయాలనే సాకుతో తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా, పంట ఉత్పత్తులను సేకరణ చేయనీయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోయారు. కోర్టుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, గిరిజన రైతుల పొట్టగొట్టే విధంగాఅలా వ్యవహరిస్తున్న లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ తీరుపై, అలాగే నకిలీ పత్రాలతో వేధిస్తున్న నాన్-ట్రైబల్స్ పై తగిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ని కోరారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు సమర్పించనున్నట్లు బాధిత గిరిజన రైతులు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని వారు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో బాధిత గిరిజన పట్టాదారులు పూణెశీ.నాగేశ్వరరావు, కుంజ లక్ష్మయ్య , ఎస్.వెంకటేశ్వర్లు, బి .వెంకటేశ్వర్లు, పడిగ సీతయ్య, శెట్టిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ల జాతీయ సమావేశంలో డాక్టర్ కవ్వంపల్లి**







న్యూ ఢిల్లీ, మే 25 (తెలంగాణ వాణి) కాంగ్రెస్సేతర రాష్ట్రాల్లో దళితులకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు పూర్తిస్థా యిలో అమలు కావడం లేదని,ఆ పథకాలను సమర్థ వంతంగా అమలు చేయాల్సి న బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.సోమవారం ఢిల్లీలోని ఇందిరా భవన్ లో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్ పర్సన్ల జాతీయస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని కీలక ప్రసంగం చేశారు.ఎస్సీలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలను కొన్ని రాష్ట్రాల్లో,ముఖ్యంగా కాంగ్రె స్సేతర రాష్ట్రాల్లో పూర్తిస్థాయి లో అమలు చేయకపోవడం వల్ల దళితులకు అన్యాయం జరుగుతున్నదని,ఈ దృష్ట్యా ఆయా పథకాల అమలు బాధ్యత నూటికి నూరు పాళ్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సామాజిక,ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశు ద్ధితో కృషి చేస్తున్నదని చెప్పారు.సామాజిక న్యా యం,సమానత్వం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మూల సూత్రాలని ఆయన గుర్తు చేశారు.దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయా లని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ నాయకులు కీలక పాత్ర పోషించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.ఎస్సీ సెల్‌ను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం.

**- హాజరైన వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు.**





**తల్లాడ, మే 25 (తెలంగాణ వాణి):** సోమవారం తల్లాడ మండలం జివిఎన్అర్ గార్డెన్స్ లో నిర్వహించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినముఖ్య నాయకుల సమావేశం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే మొన్న ఏదైతే కొంతమంది నాయకులు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా రాగమయి పై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పై అవాకులు చవాకులు పేలిన విషయం తెలిసిందే కానీ రాగమయి గాని దయానంద్ కానీ తల్లాడ మండలంలో మండల నాయకులు తెలియకుండా పర్యటించిన రోజులు ఏ ఒక్కటీ లేదని. దయానంద్ కి కవలసిన వారికీ ఎలాంటి పదవులు ఇవ్వలేదు.అధిష్టానం నిర్ణయం మేరకు ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ లో కొనసుగుతున్న వారికే పదవులు ఇచ్చారు అలాంటి వారిపై కొంతమంది పదవి కాంక్ష ఇంకా.తీరక దయానంద్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తా ఉన్నారు అలాగే ఇంకొకసారి మళ్లీ హెచ్చరిస్తున్నాం సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు రాగమయి పై కానీ రాష్ట్ర నాయకులు దయానంద్ పై గాని అవాకులు చావాకులు పేలితే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలంలో ఒక్కరో ఇద్దరో దయానంద్ ని వదిలేస్తే నష్టమేమీ లేదని ఆయన వెంట లక్షల జనం ఉన్నారని ఏ పదవిపై నైనా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ది నిర్ణయం వారు ఎవరికి ఏ పదవి ఇవ్వాలో వారికి తెలుసు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేసినటువంటి కార్యకర్తలు ఉన్నారో వాళ్లందరూ అధిష్టానం దృష్టిలో ఉంటారు అధిష్టానం ఎవరికైతే ఏ పదవి ఇచ్చిన అందరం కలిసికట్టుగా పనిచేస్తామని సభాముఖంగా తెలియజేస్తూ సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర నాయకులు దయానంద్ సుప్రీమ్ అని ఆయనదే తుది నిర్ణయం అని కూడా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మల్లారం సర్పంచ్ కటికి కిరణ్, తెలగవరం సర్పంచ్ భూక్యకాలోజీ,బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి,కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు,రామచంద్రపురం సర్పంచ్-రామారావు, పాత మిట్టపల్లి సర్పంచ్- పోట్రు సప్న, మంగాపురం సర్పంచ్ . గోవిందు శ్రీనివాసరావు,గొడుగునూరి లక్ష్మారెడ్డి, గణేశుల రవి, దగ్గుల రఘుపతి రెడ్డి,వేమిరెడ్డి కృష్ణారెడ్డి,దిరిశాల నరసింహారావు, వీరారెడ్డి,కోటిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము,అడపా అనిల్,జక్కంపూడి కిషోర్, పైడిపల్లి రవి,మారెళ్ల మల్లికార్జున్, ఎర్రి నరసింహారావు,సత్య రెడ్డి, వారాల అజయ్ -వివిధ గ్రామాల సర్పంచులు- ఉపాసర్పంచులు-కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు- వివిధ గ్రామాల వార్డు మెంబర్స్ -మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమే

**- సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు లో జిఎం(పర్సనల్) ఏజేఎం మురళీధర్ రావు**



కొత్తగూడెం సింగరేణి, మే 25 (తెలంగాణ వాణి) పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమేనని జిఎం( పర్సనల్ )ఈఈ అండ్ సి ఎస్ ఆర్ ఏజె ఎం మురళీధర్ రావు అన్నారు. సోమవారం సిఈఆర్ క్లబ్ నందు సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల



పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్,బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో ఏడాది ఏప్రిల్ 27 నుండి మే 21వ తేదీ వరకు జరిగిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి, సృజనాత్మ కు,శారీరక ధృడత్వానికి క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇందుకై సింగరేణి సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ఈ క్రీడలను ఎప్పుడు ఆడుతూ చదువు తో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న 350 మంది పిల్లలకు సర్టిఫికెట్ల తో పాటు స్పోర్ట్స్ ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ సెక్రటరి ఆర్.కేశవరావు, డివై.పిఎం అండ్ స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి కే.సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఎ వరప్రసాద రావు, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్



చుంచుపల్లి, మే 25 (తెలంగాణ వాణి) మండలంలోని ఎన్.కె నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుంచుపల్లి ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్, బాదావత్ శ్రీకాంత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, అలాంటి వారితో స్నేహాలు ఏర్పరచుకోకుండా, వారికి దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో, క్రమశిక్షణతో కూడిన చదువులు చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి, అటు గురువులకు, తల్లిదండ్రులకు, ఇటు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, కళ్యాణి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి,సీనియర్ సిటిజెన్ చల్లగుండ్ల కృష్ణయ్య,వెల్ఫేర్ సొసైటీ సత్యనారాయణ, లయన్స్ క్లబ్ కోనేరు నాగేశ్వరరావు, టీఎన్జీవో ప్రెసిడెంట్ రామారావు, తేరాల వీరభద్రం, బొమ్మిడి శ్రీకాంత్, పోతోజు గంగాధర్, కోటేశ్వరరావు, ప్రసాద్,నవత రాజేశ్వరరావు, సురేష్, విష్ణు తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజ్యసభ రేసు బీజేపీ నుంచి ఎవరు..

## - జనసేన నుంచి ఎవరు

**విజయవాడ** ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికల వేడి క్లైమాక్స్ దశకు చేరుకుంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలాన్ని బట్టి ఈ నాలుగు స్థానాలు అధికార ఎన్డీఏ కూటమి ఖైవసం చేసుకోవడం ఖాయం కాగా, బీజేపీకి దక్కే కోటా సీటుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు ఈ రేసులో ఏపీ బీజేపీ స్థానిక నేతల పేర్లు బలంగా వినిపించినప్పటికీ, తాజా సమీకరణాల ప్రకారం తమిళనాడు మాజీ బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై పేరు రేసులోకి రావడం సంచలనంగా మారింది. ఢిల్లీ బీజేపీ అధిష్టానం ఈ ఏకైక స్థానం కోసం అన్నామలై, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, మరియు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్లను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశంలో బీజేపీని బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలైను ఆంధ్రప్రదేశ్ కోటా నుండి రాజ్యసభకు పంపించాలని ఢిల్లీ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు మరియు అక్కడ ప్రాంతీయ పార్టీలైన డీఎంకే, ఏఐఏడీఎంకేలతో పోటీని తట్టుకునేందుకు అన్నామలైకు పార్లమెంట్ వేదికగా ఒక జాతీయ గుర్తింపు ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది.ఎన్నికల్లో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ కూడా అన్నామలై తరపున ప్రచారం చేయడంతో, కూటమి భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ కూడా ఇందుకు అభ్యంతరం చెప్పకపోవచ్చనే విశ్లేషణలు వినపడుతున్నాయి. మరోవైపు ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడా గట్టి పోటీ ఇస్తోంది. రాయలసీమ ప్రాంతంలో పట్టున్న సీనియర్ నాయకుడైన కిరణ్ కుమార్ రెడ్డిని రాజ్యసభకు పంపితే అటు ప్రాంతీయ బలాన్ని పెంచడంతో పాటు, పార్లమెంట్‌లో ఒక సీనియర్ వాయిస్‌ను ఉంచవచ్చని అధిష్టానం భావిస్తోంది.వీరిద్దరితో పాటు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ, క్లిష్ట సమయాల్లో కూడా ఏపీలో బీజేపీ కేడర్‌ను నడిపించిన లోకల్ సీనియర్ లీడర్ పీవీఎన్ మాధవ్ పేరు కూడా పరిశీలనలో ఉంది.

జూన్ 1న అధికారికంగా నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది మరికొద్ది రోజుల్లోనే తేలనుంది. కూటమితో సఖ్యతగా ఉండే నేతకే అవకాశం ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.జనసేన కోటాలో ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 18న జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో జనసేన పార్టీకి దక్కే ఒకే ఒక్క స్థానంపై పవన్ కళ్యాణ్ పక్కా వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇతర పార్టీలు కార్పొరేట్ శక్తులకు పెద్దల సభ సీట్లు ఇచ్చినట్లు కాకుండా, ఈసారి కేవలం జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నేతకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ రేసులో మొదటి నుండి పవన్ కళ్యాణ్‌కుఅన్ని విధాలా అండగా నిలిచిన ప్రముఖ పారిశ్రామికవేత్త, జనసేన నేత లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో బలమైన టాక్ నడుస్తోంది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన రమేష్‌ను పెద్దల సభకు పంపడం ద్వారా పవన్ కళ్యాణ్ ఒక బలమైన సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. లింగమనేని రమేష్‌తో పాటు పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కాపు సామాజిక వర్గానికి చెందిన మరికొందరు సీనియర్ లీడర్ల పేర్లను కూడా పవన్ కళ్యాణ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఉమ్మడి గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పేరు కూడా పరిశీలనలో ఉంది.

అసెంబ్లీ ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన నాయకులకు లేదా పార్టీ వాయిస్‌ను ఢిల్లీ స్థాయిలో హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పవర్‌ఫుల్‌గా వినిపించగల జనసేన ముఖ్య నేతలకు ఈ ఛాన్స్ ఇస్తే భాగుంటుందని అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు లోక్‌సభ మరియు రాజ్యసభ రెండింటిలోనూ జనసేనకు అధికారిక ప్రాతినిధ్యం లేదు.ఈ ఎన్నికతో తొలిసారిగా రాజ్యసభలో జనసేన జెండా ఎగరబోతుండటంతో, పవన్ కళ్యాణ్ ఎంపిక చేసే అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేవలం జనసేన పార్టీ ఐడెంటిటీని, రాష్ట్ర హక్కులను ఢిల్లీలో గట్టిగా వినిపించే పక్కా జనసేన వారికే ఈ సీటు దక్కుతుందని పార్టీ శ్రేణులు నమ్ముతున్నాయి. జూన్ 1న నోటిఫికేషన్ విడుదల కానుండటంతో, ఈ వారంలోనే పవన్ కళ్యాణ్ జనసేన అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## ఎన్ఆర్ ఐ తమ్ముళ్ల మధ్య విభేధాలు

**నెల్లూరు :** తెలుగుదేశం ఎన్ఆర్ఐ విభాగంలో వర్గ విభేదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయని అంటున్నారు. గల్ఫ్ దేశాల్లో టీడీపీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. విదేశాల్లోనూ ఈ తరహా రాజకీయంతో పార్టీకి తలనొప్పిగా మారుతున్నారని పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా గల్ఫ్ టీడీపీ విభాగంలో కొనసాగుతున్న ఆధిపత్య పోరుతో పార్టీ నేతలు పరస్పరం ముఖాలు కూడా చూసుకోని బద్ధ విరోధుల్లా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితులతో గల్ఫ్ టీడీపీలో గందరగోళం చోటుచేసుకుందని చెబుతున్నారు.ఇక ఎన్ఆర్ఐ నేతల వ్యవహారశైలితో గల్ఫ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతున్న రాష్ట్ర నేతలు కూడా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఒక నేత మాత్రం వర్గాలను పెంచేలా వ్యవహరిస్తున్నారని జరుగుతున్న ప్రచారం మరింత హీట్ పుట్టిస్తోందని అంటున్నారు. తరచూ గల్ఫ్ కు వస్తున్న ఆ నేత అగ్నికి ఆజ్యం పోసేలా ప్రవర్తిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక గల్ఫ్ టీడీపీలో విభేదాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం ఎన్ఆర్ఐ టీడీపీలో కలవరం పుట్టిస్తోందని అంటున్నారు. ఎన్ఆర్ఐ నేతలుగా చెప్పుకునే వారు కూడా పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్థానికంగా ఉన్న కార్యకర్తలను కూడా కలవడం లేదని అంటున్నారు. విదేశాల నుంచి వచ్చే పార్టీ నేతలను కలిసేందుకు కూడా గల్ఫ్ లో ఉన్న ఒక పెద్ద ఇష్టపడటం లేదని అంటున్నారు. ఆయన అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదన్న చర్చ ఆసక్తి రేపుతోంది. రాజకీయంగా కీలకమైన గల్ఫ్ ప్రాంతాన్ని పార్టీ నాయకత్వం నిర్లక్ష్యం చేయడంపై కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. మరోవైపు పార్టీ హైకమాండ్ గల్ఫ్ టీడీపీని పట్టించుకోవడం లేదని, ఎక్కువగా అమెరికా, బ్రిటన్ లో ఉండే పార్టీ నేతలకే అవకాశాలు ఇస్తున్నారని, ఆయా శాఖలకే ప్రాధాన్యం ఇస్తున్నారని పశ్చిమాసియాలో ఉన్న కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గల్ఫ్ టీడీపీ విభేదాలు ఉన్నాయనే విషయం తాజాగా మరోమారు బయటపడింది. పార్టీ మహానాడుకు ముందు జిల్లాల్లో మినీ మహానాడు నిర్వహించినట్లే, విదేశాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. ఇక శుక్రవారం ఖతార్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. అయితే మరోవర్గం కూడా ఖతార్ లో సమావేశం ఏర్పాటు చేసి దీనికి పెనమలూరు ఎమ్మెల్యే బొడే ప్రసాద్ ను ముఖ్య అతిథిగా తీసుకువచ్చింది. దీంతో ఒకే రోజు, ఒకే దేశంలో రెండు వేర్వేరు సమావేశాలు జరగడం కార్యకర్తల్లో గందరగోళానికి దారితీసిందని అంటున్నారు. ఈ పోటాపోటీ కార్యక్రమాలను అడ్డుకునేందుకు రెండు పక్షాలు చివరి వరకు ప్రయత్నించాయని కూడా చెబుతున్నారు. ఈ పరిణామాలు గల్ఫ్ లో ఉంటున్న టీడీపీ కార్యకర్తలను ఆవేదనకు గురిచేస్తున్నాయి. పశ్చిమాసియాలో సుమారు 5 లక్షల మంది తెలుగువారు పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో గోదావరి జిల్లాల వాసులతోపాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారని అంటున్నారు. పార్టీలో పరిణామాలను ప్రత్యర్థులు అనుకూలంగా మలచుకునే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. గల్ఫ్ లోనే ఉంటున్న మలయాళీలు పార్టీలను బలోపేతం చేసుకుంటుంటే, టీడీపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని కార్యకర్తలు వాపోతున్నారు. ప్రధానంగా గ్రూపు రాజకీయాలు, కులాల ఆధిపత్యం వల్ల పార్టీకి నష్టం చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు హైకమాండ్ తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## 11 లక్షల మంది ఉద్యోగాలు

### - .3.6 లక్షల కోట్లఐటీ ఎగుమతులు

**హైదరాబాద్,** హైదరాబాద్ ఐటీ రంగానికి తిరుగులేదని మరోసారి నిరూపితమైంది! మన భాగ్యనగరం సరికొత్త రికార్డుల వైపు దూసుకుపోతోంది. కొత్త కంపెనీలు, గ్లోబల్ సెంటర్ల రాకతో ఈ ఏడాది చివరికల్లా ఇక్కడి ఐటీ ఉద్యోగుల సంఖ్య ఏకంగా 11 లక్షలకు చేరబోతోందని ఐటీ శాఖ అంచనా వేస్తోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాల వేటలో ఉన్నవారికి, హైదరాబాద్ గ్రోత్‌ను చూస్తున్నవారికి ఇది నిజంగా సూపర్ గుడ్ న్యూస్. ఈ ఐటీ జోరు మున్ముందు ఎలా ఉండబోతోందో ఇప్పుడు చూద్దాం ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం చూస్తే, గతేడాది డిసెంబర్ నాటికే హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల సంఖ్య దాదాపు 10.2 లక్షల వరకు ఉంది. ఇక అంటే ఇప్పటికే మన సిటీలో ఒక భారీ ఐటీ సైన్యం కొలువుదీరి ఉందన్నమాట. ఇప్పుడు ఆ నెంబర్ మరింత పెరిగి 11 లక్షల మార్కును తాకడానికి రెడీ అవుతోంది. ఉద్యోగాలు పెరగడానికి కారణం ఏంటి?: హైదరాబాద్‌కు క్యూ కడుతున్న కొత్త ఇంటర్నేషనల్ కంపెనీలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఈ భారీ వృద్ధికి ముఖ్య కారణం. ఇక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్ ఆకట్టుకోవడంతో గ్లోబల్ కంపెనీలు తమ కార్యాలయాలను ఇక్కడే స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో స్థానిక ప్రతిభకు విస్తృతమైన అవకాశాలు లభిస్తున్నాయి. ఎగుమతుల్లోనూ రికార్డుల వేట: ఉద్యోగాలే కాదు, ఆదాయం పరంగా కూడా హైదరాబాద్ ఐటీ రేంజ్ మారిపోయింది.ఇక ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రం నుంచి జరిగిన ఐటీ ఎగుమతుల విలువ అక్షరాలా రూ.3.13 లక్షల కోట్లు. ఇక ఈసారి ఆ రికార్డును బ్రేక్ చేస్తూ.. ఐటీ ఎగుమతులు ఏకంగా రూ.3.6 లక్షల కోట్లకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మొత్తానికి చూస్తే, ఐటీ హబ్‌గా హైదరాబాద్ ఇప్పట్లో తగ్గేదేలే అంటోంది. ఇక 11 లక్షల మంది ఉద్యోగులు, రూ.3.6 లక్షల కోట్ల ఎగుమతుల లక్ష్యంతో సిటీ గ్లోబల్ మ్యాప్‌లో మరింత స్ట్రాంగ్‌గా నిలబడబోతోంది. ఇక ఈ గ్రోత్ ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన అవకాశాలు మన యువత సొంతం కావడం ఖాయం.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ఆందోళనకు దిగిన మొక్కజొన్న రైతులు

### - రోడ్డుపై బైఠాయించి ఆందోళన

**నాగర్ కర్నూలు** మొక్కజొన్న రైతులు అందోళన బాట పట్టారు. తాడూరు మండలంలో ఇంద్రకల్ రోడ్డు మొక్కజొన్న సేకరణ గోదాముల వద్ద పది రోజులుగా మొక్కజొన్న ట్రాక్టర్లతో రైతుల నిరీక్షణ ధర్నా కు దారి తీసింది. రోడ్డుకు ఇరువైపులా భారీగా కిలోమీటర్ల మేర మొక్కజొన్న ట్రాక్టర్లు, లారీలు నిలిచిపోయాయి. ఒక గోదాం నిండిందని మరొక గోదాంకు పంపించారని, ఆ గోదాంలో కూడా నిండుతుందని.. మా పరిస్థితి ఏంటని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. రైతుల అందోళనతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. తిండి తిప్పలు లేకుండా పడిగాపులు కాస్తున్నామంటున్నారు రైతులు. కొనుగోళ్లు వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాక్రోచ్ జనతా పార్టీ హిస్టరీ తెలుసా

**న్యూఢిల్లీ,** దశ రాజకీయాలను మారుస్తాం.. అవినీతి లేని పరిపాలన అందిస్తాం.. యువత నుంచి మొదలు పెడితే వృద్ధుల వరకు మెరుగైన పరిపాలన అందిస్తాం.. ఇలా సంచలన హామీలతో ఆన్లైన్లో ఏర్పాటు అయింది కాక్రోచ్ జనతా పార్టీ. ఈ పార్టీ ఇప్పటికే ఇన్స్టాగ్రామ్ లో చాలామంది ఫాలోవర్స్ ను పొందింది.. సంచలన ప్రకటనలతో ఇంకా ఇంకా సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది.కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడిగా అభిజిత్ కొనసాగుతున్నారు. ఈయన అమెరికాలో చదువుతున్నారు. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడిగా ఈయన సంచలన విషయాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నారు. దేశ రాజకీయాలను మారుస్తామని, ప్రజలు తమకు సహకరించాలని కోరుతున్నారు. ఎక్కడో అమెరికాలో ఉంటూ.. ఇటువంటి ప్రకటనలు చేస్తున్న అభిజిత్ మీద కొంతమంది విమర్శలు చేస్తుండగా.. మరికొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అభిజిత్ ఇప్పుడు దేశ రాజకీయాలలో ఒక సంచలన వ్యక్తిగా మారిపోయారు. జనరేషన్ జెడ్ ఉద్యమాన్ని తీసుకురావాలని కోరుతున్న ఈయన.. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీకి పని చేశారు. ఇప్పుడు ఈయన బోస్టన్ లో చదువుకుంటున్నారు. అక్కడి నుంచే కాక్రోజ్ జనతా పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు.సోషల్ మీడియాలో సంచలన సృష్టిస్తున్న అభిజిత్ కు ఇప్పుడు ఒక్కసారిగా దిమ్మ తిరిగిపోయింది.

ఆయన ఇన్స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్టు తెలుస్తోంది. దాన్ని రికవరీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను కూడా ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు. అయితే ఇప్పుడు పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా ప్లాట్ఫామ్ మీద ఆయనకు యాక్సిస్ లేకుండా పోయింది. ఒకవేళ ఎవరైనా పోస్టులు చేస్తే.. వాటిని అధికారిక ప్రకటనలుగా భావించవద్దని అభిజిత్ వెల్లడించారు.మనదేశంలో సోషల్ మీడియాలో రకరకాల వ్యక్తులు పుట్టుకొస్తుంటారు. కొంతమంది సెలబ్రెటీలు అవుతుంటారు. వారిని చాలామంది ఫాలో అవుతుంటారు. అలా అయినంత మాత్రాన వారేమీ దేశ పరిపాలకులు కాలేరు. మహా అయితే సెలబ్రిటీల హోదా అనుభవిస్తారు. డబ్బు కూడా సంపాదిస్తారు. అంతవరకే వారి స్థాయి ఆగిపోతుంది. అంతకుమించి ఊహించుకుంటే మాత్రం మొదటికే మోసం వస్తుంది. ఇప్పుడు అభిజిత్ విషయంలో కూడా అదే జరుగుతుందని విశ్లేషకులు అంటున్నారు. సోషల్ మీడియాలో ఒక పార్టీ ఏర్పడినంత మాత్రాన అది దేశాన్ని పరిపాలిస్తుందని ఎలా అనుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అనవసరంగా హడావిడి తప్ప ఉపయోగం లేదని వారు స్పష్టం చేస్తున్నారు.

## డ్యామేజ్ కంట్రోల్‌లో జగన్

**విజయవాడ,** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామం ఒకటి చోటుచేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీగా టిడిపి చెప్తోంది. ఒక పద్ధతి ప్రకారం ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అయితే ఇది పొలిటికల్ గా డ్యామేజ్ చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతోంది.. అందుకే జగన్మోహన్ రెడ్డి మొన్న ప్రెస్మీట్లో ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీతో పాటుగాగన్ కల్చర్ అనేది తెలుగుదేశం పార్టీ పేటెంట్ అంటూ మాట్లాడారు. ఎవరి హయాంలో బాబాయ్ హత్య జరిగిందో చెప్పాలని సవాల్ చేశారు. అంతకుముందు మాజీమంత్రి విడదల రజిని సైతం ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ ప్రశ్నించారు. తమను అనవసరంగా అలా అనవద్దని కూడా హెచ్చరించారు. అయితే ఒక పద్ధతి ప్రకారం టిడిపి నాయకత్వం గొడ్డలిని హైలెట్ చేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పిలిచే కంటే గొడ్డలి పార్టీగా ఎలివేట్ అయ్యేలా చేసింది.

అయితే ఆ డ్యామేజ్ కంట్రోల్ లో భాగంగా జగన్మోహన్ రెడ్డి సైతం రంగంలోకి దిగారు. వివరణ ఇచ్చే ప్రయత్నంలో భాగంగా టిడిపి పై ఎదురుదాడికి దిగారువైయస్ వివేకానంద రెడ్డి హత్య అనేది వచ్చే ఎన్నికల్లో కూడా సజీవంగా నిలుస్తుంది అనేది బహిరంగ రహస్యం. 2019 మార్చి 15న దారుణ హత్యకు గురయ్యారు వివేకానంద రెడ్డి. తొలుత గుండెపోటుగా చిత్రీకరించారు వాళ్లే. కాదు కాదు గొడ్డలితో నరికి చంపారు అన్నది వాళ్లే. జగన్మోహన్ రెడ్డి నోటి నుంచి గొడ్డలి అనే మాట పదే పదే వచ్చింది. అయితే ఆ తర్వాత కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. సొంత కుటుంబ సభ్యులే హత్య చేశారని ఆరోపణలు రావడం.. నిందితులను జగన్మోహన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని సొంత కుటుంబ సభ్యులు ఆరోపించడం వంటివి ఈ కేసులో హైలైట్ అయ్యాయి. సిబిఐ విచారణను సైతం అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించలేదు కదా.. దర్యాప్తు పై సైతం ప్రభావం చూపిందని ఆరోపణలు వచ్చాయి. వివేకానంద రెడ్డి హత్య అంశం మొన్నటి ఎన్నికల్లో విపరీతమైన ప్రభావం చూపింది. అందుకే ఈ అంశాన్ని సజీవంగా ఉంచి జగన్మోహన్ రెడ్డిని ఇరుకున పెట్టాలని టిడిపి భావిస్తుంది.గొడ్డలి పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చూపే ప్రయత్నం చేస్తోంది టిడిపి. అయితే తమది గొడ్డలి పార్టీ ఎలా అని జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించడం విశేషం. వివేకానంద రెడ్డి హత్య జరిగింది టిడిపి సమయంలోనని.. ఆయనను హత్య చేసిన ప్రధాన నిందితుడు ఇప్పుడు టిడిపితో కలిసి పని చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. అయితే చనిపోయింది స్వయానా తన బాబాయ్. కచ్చితంగా నిందితులను శిక్షించాల్సింది ఆయనే. కానీ ఐదు సంవత్సరాలు అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి మాత్రం వివేకా హత్య కేసులో సీరియస్ గా దృష్టి పెట్టినట్టు లేదన్న విమర్శలు వచ్చాయి. పైగా నిందితులను కాపాడారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే గొడ్డలి పార్టీ అనే ముద్ర బలంగా వెళ్తోంది ఆ పార్టీపై.

## వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

### - ప్రియుడితో కలిసి హత్య చేసి, జేసీబీ సహాయంతో మృతదేహం పూడ్చివేత

**సంగారెడ్డి** వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడని భర్తను భార్యే హతమార్చింది. పైగా ప్రియుడితో కలిసి మృతదేహాన్ని జేసీబీ సహాయంతో పూడ్చివేసింది.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో నివసిస్తూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కల్పన నర్సుగా పని చేస్తోంది. కొన్ని నెలలుగా ఎల్గోయి గ్రైని పండరి అలియాస్ చింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని, అడ్డుగా ఉన్నాడని ఈ నెల 16వ తేదీన భర్త ముత్యంరెడ్డిని హతమార్చింది.

చనిపోయిన తన సోదరుడికి సమాధి కట్టిస్తామని చెప్పి జేసీబీ సహాయంతో గ్రామ శివారులోని తన పొలంలో గుంత తవ్వించి, భర్త మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. తరువాత ఈ నెల 18వ తేదీన భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది నిందితురాలు. విచారణ క్రమంలో అనుమానం వచ్చి నిలదీయగా, తన ప్రియుడితో కలిసి తానే ముత్యం రెడ్డిని హతమార్చినట్లు అంగీకరించింది. దీంతో 9 రోజుల తరువాత పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి, నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## అటెన్షన్ డైవర్షన్ ముఠా అరెస్టు

**నల్లగొండ** అటెన్షన్ డైవర్షన్ అంతర్ రాష్ట్ర దొంగలను నల్లగొండ వన్టౌన్ పోలీసులు పట్టుకున్ననారు. నిందితులకు రైతన్నలే టార్గెట్. బ్యాంకుల వద్ద రైతుల కష్టార్జిత డబ్బులపై కన్నేసిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ అయింది. బ్యాంకు నుంచి నగదు తీసుకున్న రైతులను ఫాలో అవుతూ, డబ్బులు పడిపోయాయి..బైక్కు ఆయిల్ కారుతోంది..బట్టలపై మురికి పడింది.. అంటూ మాటల్లో పెట్టి దృష్టి మళ్లించి ముఠా నగదు దోచేస్తుంది. నల్గొండ, నకిరేకల్ ప్రాంతాల్లో రైతులను టార్గెట్ చేసిన దొంగలు 24 గంటల్లోనే వన్ టౌన్ పోలీసుల వలలో చిక్కారు. నిందితులనుంచి రూ.2.20 లక్షల నగదు, బైక్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి మట్లాడుతూ బ్యాంకుల నుంచి భారీ నగదు తీసుకొస్తే ఒంటరిగా వెళ్లొద్దు. అపరిచితులు మాట్లాడితే అప్రమత్తంగా ఉండండి. × బైక్ దగ్గర, నగదు దగ్గర అపరిచితులను నమ్మొద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వండి. ఒక్క క్షణం నిర్లక్ష్యం? జీవితాంతం నష్టం అవుతుంది. రైతన్నలు, ప్రజలు అవగాహనతో నడుచుకోవాలని సూచించారు.

## కేంద్రమంత్రులకు ర్యాంకింగ్స్..

**న్యూఢిల్లీ,** కేంద్ర మంత్రివర్గ విస్తరణ త్వరలో ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఈసారి విస్తరణలో తెలంగాణకు మరో మంత్రి పదవి రావొచ్చన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన పాలనా శైలిలో మరో కీలక మలుపు తీసుకుంది. కేంద్ర మంత్రులు, వారి శాఖల పనితీరును వివిధ పారామీటర్ల ఆధారంగా మొదటిసారి ర్యాంకులు ఇచ్చారు. వీటిని క్యాబినెట్ సమావేశంలో ప్రదర్శించడం ఒక సానుకూల అభివృద్ధి. ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత జవాబుదారీగా, ఫలితాల దిశగా నడిపించే దిశలో ముఖ్యమైన అడుగు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మొదటి నుంచి తన కేబినెట్‌లో మంత్రులకు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు పనితీరులో ర్యాంకులు ఇస్తున్నారు. మోదీ ఇప్పుడు చంద్రబాబును అనుసరిస్తున్నారు.తాజాగా మోదీ ప్రకటించిన ర్యాంకుల్లో కన్స్యూమర్ అఫైర్స్, బొగ్గు, విద్యుత్, వైద్య శాఖలు వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు చూపాయి. ఫిర్యాదుల పరిష్కారం, సంక్షోభ నిర్వహణ, ఫైల్ పారవేయడం, పరిపాలనా సమర్థత వంటి కీలక అంశాల్లో ఈ శాఖలు ముందుండటం గమనార్హం. ముఖ్యంగా వినియోగదారుల సమస్యల పరిష్కారం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో తీసుకున్న చర్యలు కన్స్యూమర్ అఫైర్స్ శాఖను ప్రత్యేకంగా హైలైట్ చేశాయి. ఈ ర్యాంకింగ్స్ ప్రజలకు మేలు చేసే నిర్ణయాలను త్వరగా అమలు చేయడం, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం వంటి లక్ష్యాలతో రూపొందించబడింది. ఇది పాలకుల్లో పోటీ మనస్తత్వాన్ని ప్రోత్సహిస్తుంది. నిర్లక్ష్యానికి తావు లేకుండా చేస్తుంది.ప్రభుత్వాలు తరచూ పథకాలు ప్రకటిస్తాయి, కానీ వాటి అమలు, ఫలితాలు చాలా సార్లు వెనుకబడి ఉంటాయి. ఇలాంటి సమయంలో శాఖల పనితీరును కొలిచే స్పష్టమైన మెకానిజం ఉండటం ప్రజా సేవా ధోరణిని బలపరుస్తుంది. ఇది మంత్రులు మాత్రమే కాక, సచివాలయాలు, అధికారుల వరకు కూడా జవాబుదారీతనాన్ని పెంచుతాయి. ఈ విధానం ద్వారా ప్రభుత్వం తన నిర్వహణను కార్పొరేట్ స్టైల్‌లో వ్యవస్థీకరించడం స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితాల ఆధారంగా ప్రశంసలు, సూచనలు, అవసరమైతే సవరణలు చేయడం ద్వారా పాలనా సామర్థ్యం మెరుగుపడే అవకాశం ఎక్కువ.అయితే, ఈ ర్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఉండాలి. కొన్ని శాఖలు సహజంగా సవాళ్లు ఎక్కువ ఎదుర్కొంటాయి కాబట్టి, పారామీటర్లు సమగ్రంగా, వాస్తవికంగా ఉండాలి. అలాగే, ఈ వ్యవస్థ నిరంతరం కొనసాగి, కేవలం ఒక్క సమావేశానికి పరిమితం కాకుండా ఉండాలి. మొత్తం మీద, ఈ చర్య ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత చురుకుగా, ఫలితభిరుచిగా మార్చడానికి ఉపయోగపడుతుందని ఆశించవచ్చు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం కావడం, పథకాలు సకాలంలో అమలు కావడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.ఈ కొత్త ప్రయత్నం విజయవంతమైతే, భారత పాలనా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. మంత్రులు మాత్రమే కాదు, మొత్తం ప్రభుత్వ వ్యవస్థ ఫలితాల మీద దృష్టి సారించే సంస్కృతి ఏర్పడటం దేశం కోసం శుభ సూచన.

## బొగ్గు నుంచి గ్యాస్...

**ముంబై,** భారతదేశం ఇంధన దిగుమతులపై ఎంతగా ఆధారపడి ఉందో ఇటీవలి ఘటనలు మరోసారి ఉద్ఘాటించాయి. ఎల్ఎన్‌జీలో 42 శాతం ఖతార్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. అయితే తాజాగా పశ్చిమాసియా యుద్ధం కారణంగా అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడిచేశాయి. ఇరాన్ గల్ఫ్ దేశమైన ఖతార్‌పై దాడిచేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తడంతో భారత్‌కు ఎల్ఎన్‌జీ సరఫరా 30 శాతం పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం గ్యాస్ సరఫరా తగ్గడం కేవలం భారత్ సమస్య మాత్రమే కాదు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్ స్థిరత్వానికి కూడా హెచ్చరిక.కేంద్ర ప్రభుత్వం ఎల్ఎన్‌జీ కొరత తీర్చడానికి కీలక నిర్ణయం తీసుకుంది. 37,500 కోట్ల రూపాయలతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుకు చేపట్టిన నిర్ణయం సమయోచితం మాత్రమే కాదు, దూరదృష్టి కలిగిన వ్యూహాత్మక చర్య. బొగ్గు నుంచి గ్యాస్ ఉత్పత్తి చేసే ఈ సాంకేతికత ద్వారా దేశం దీర్ఘకాలికంగా విదేశీ ఆధారాలను తగ్గించుకోవడం సాధ్యమవుతుంది.ఖతార్, దుబాయ్ వంటి దేశాలపై ఎల్ఎన్‌జీ కోసం అత్యధికంగా ఆధారపడటం భారత్ శక్తి భద్రతకు పెద్ద ముప్పు. భౌగోళిక రాజకీయ సంక్షోభాలు ఎప్పుడు ఏ రూపంలో మన సరఫరా గొలుసును దెబ్బతీస్తాయో చెప్పలేం. గతంలో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం కూడా ఇంధన ధరలను పెంచి భారత్‌ను ఇబ్బంది పెట్టింది. ఇలాంటి సందర్భాల్లో స్థానిక ఉత్పాదకతను పెంచకపోతే, ఆర్థిక వ్యవస్థ మీద ఒత్తిడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం భారత్ చరిత్రలో మొదటి సారి ఇంత పెద్ద స్థాయిలో చేపట్టిన ప్రయత్నం.

దేశంలో సమృద్ధిగా ఉన్న బొగ్గు వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని, సింథటిక్ గ్యాస్ ఉత్పత్తి చేయడం ద్వారా దిగుమతులు తగ్గించి, విదేశీ మారక నిల్వలను కాపాడవచ్చు.ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఖతార్‌పై మాత్రమే కాక, మొత్తం ఇంధన దిగుమతులపై ఆధారం తగ్గుతుంది. ఉపాధి అవకాశాలు పెరగడం, బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల అభివృద్ధి, శక్తి భద్రత వంటి బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. అంతేకాకుండా, ఇది ప్రపంచానికి ఒక మార్గదర్శకంగా నిలవవచ్చు. ఖతార్ వంటి దేశాలపై ఆధారపడిన అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా ఇలాంటి మార్గాలు అన్వేషించేలా చేస్తుంది. అయితే, ఈ ప్రయత్నం సవాళ్లు లేకుండా కాదు. పర్యావరణ భద్రత, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, ఆధునిక టెక్నాలజీ అవసరం ఉంది. కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ (సీసీఎస్) వంటి సాంకేతికతలను తప్పనిసరిగా అనుసరించాలి. ప్రారంభ దశలో ఖర్చులు ఎక్కువైనా, దీర్ఘకాలిక లాభాలు భారీగా ఉంటాయి.ఇంధన రంగంలో స్వాతంత్ర్యం సాధించడం ఏ దేశానికైనా జాతీయ భద్రతకు సమానం. ఖతార్ సంక్షోభం భారత్‌కు ఒక కఠిన హెచ్చరికగా మారి, స్వయం సమృద్ధి వైపు వేగంగా అడుగులు వేయడానికి కారణమైంది. మోదీ సర్కారు చేపట్టిన కోల్ గ్యాసిఫికేషన్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తే, ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాకుండా, భారత్ ఇంధన విధానంలోనే ఒక చారిత్రక మలుపుగా నిలుస్తుంది. ఈ దిశలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ రక్షణ, సమర్థవంతమైన అమలుతో ఈ ప్రయత్నం పూర్తి విజయం సాధించాలని ఆశిద్దాం.

## ప్రారంభమైన రోహిణి కార్తె..

## భానుడి భగభగలు...

### - అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక!

**బ్రహ్మంగారిమఠం** సోమవారం నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానుంది. జూన్ 8వ తేదీ వరకు కొనసాగే ఈ కార్తె కాలంలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ వేడిమి వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్, తీవ్ర అలసట, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకో వడానికి రోజంతా తరచుగా నీరు తాగాలని, కేవలం దాహం వేసినప్పుడే కాకుండా మధ్యమధ్యలో పానీయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి, అత్యవసరమైతే తప్ప బయటకు రావ ద్దని కోరారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించాలని, లేత రంగు కాటన్ దుస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శరీరాన్ని చల్లబరిచేందుకు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం మరియు ఓఆర్ఎస్ (ాఖీూ) పానీయాలు తీసుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పుచ్చకాయ, దోసకాయ, ఖర్బూజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

## డివిజన్లు పెరిగిన తర్వాతే
# జీవీఎంసీ ఎన్నికలు

**విశాఖపట్టణం** మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ పాలక వర్గం మార్చి 17తో పదవీ విరమణ చేసింది. దాంతో అంతా మాజీలు అయ్యారు. కొత్తగా ఎన్నికలు నిర్వహిసే మరోసారి కార్పోరేటర్ అనిపించుకోవాలని అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవి పోయి అపుడే రెండు నెలలు పై దాటింది. ఇలా మాజీ కార్పోరేటర్లు ఉంటే ఆశావహులు కూడా అనేక మంది రేసులోకి వస్తున్నారు. అందరి ఆలోచనలు ఎన్నికల మీదనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తుంది అన్న వార్తలతో అంతా వేచి చూస్తున్న నేపథ్యం ఉంది. అయితే జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయని తాజాగా వస్తున్న వార్తలు అయితే ఆశావహులలో ఆందోళన కలిగిస్తున్నాయి.ఎందుకు జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయి అంటే వార్డుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వల్లనే అని అంటున్నారు. జీవీఎంసీకి 98 వార్డులు ప్రస్తుతం ఉన్నాయి. అయితే ప్రతీ పదిహేను వేల మందికి ఒక డివిజన్ అన్న విధానం మేరకు కార్పోరేషన్ వర్డులు విభజించాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు కసరత్తు చేసి 120 దాకా వార్డులను పెంచారు. ఆ ముసాయిదాను ప్రభుత్వానికి పంపించారు కూడా. అయితే అలా కాదు వార్డులను ఏకంగా 150 దాకా పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోంది అని తెలుస్తోంది.అయితే మరో ముప్పై వార్డులు పెంచాలీ అంటే జీవీఎంసీకి పక్కన ఉన్న అరవై దాకా ఉన్న పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల వార్డుల సంఖ్య బాగా పెరుగుతుంది. పెందుర్తి, ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ అయితే ఉంది. వాటికి ఆయన పంచాయతీలలో కూడా సుముఖత ఉంది అని అంటున్నారు. పెద్ద కసరత్తు గానే : అయితే జీవీఎంసీలో ఈ వార్డుల విభజన అన్నది పెద్ద కసరత్తు గానే చూస్తున్నారు. ఇదంతా అయ్యేసరికి కనీసంగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందని అంటున్నారు. దాంతో సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జీవీఎంసీకి ఉండే చాన్స్ లేదని అంటున్నారు. ఇక వార్డుల సంఖ్య పెరిగితే కూటమిలోని మూడు పార్టీల ఆశావహులకు పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. అదే సమయంలో పరిశ్రమలు అభివృద్ధి అంతా రూరల్ సెక్టార్ వైపుగానే ఉంది. అందువల్ల అక్కడ పంచాయతీలను జీవీఎంసీలో చేర్చితే అర్బన్ లుక్ వస్తుందని అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని, అనుమతులకు కూడా సులువుగా ఉంటుందని భావిస్తున్నారు.ఇదిలా ఉంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా జీవీఎంసీ వార్డులను 150 దాకా పెంచాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి వినతి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ఎమ్మెల్యేలు కూడా దీని మీద కోరారని అంటున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా జీవీఎంసీ విస్తరణకు అంగీకరించారని చెబుతున్నారు. దాంతో జీవీఎంసీ వార్డులు బాగా పెరుగుతాయని చెబుతున్నారు. అదే కనుక జరిగితే మాత్రం ఎన్నికలు వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో రాష్ట్రంలో మిగిలిన కార్పోరేషన్లు మున్సిపాలిటీలతో పాటుగా జీవీఎంసీ ఎన్నికలు ఉండవన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## రాజ్యసభ రేసు..టీడీపీ నుంచి బరిలో ఐదుగురు

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల చర్చ వేడెక్కుతోంది. మరో నెల రోజుల్లో రాష్ట్రానికి చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండటంతో అధికార కూటమిలో ఆసక్తికరమైన రాజకీయ సమీకరణాలు కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ , జనసేన, భారతీయ జనతా పార్టీ మధ్య స్థానాల పంపకం ఎలా ఉండబోతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. అదే సమయంలో ఈ స్థానాల కోసం పలువురు నేతలు, వ్యాపారవేత్తలు, పార్టీకి సన్నిహితులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం నాలుగు స్థానాల్లో రెండు టీడీపీకి, ఒక్కో స్థానం జనసేన, బీజేపీకి కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీలో బీజేపీకి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోయినా, కేంద్రంలోని ఎన్డీఏ లో కీలక భాగస్వామి కావడంతో ఒక రాజ్యసభ సీటు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే గతంలో విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బీజేపీకి కేటాయించిన నేపథ్యంలో ఈసారి మూడు స్థానాలు టీడీపీకి, ఒకటి జనసేనకు ఇవ్వొచ్చనే ప్రచారం కూడా సాగుతోంది.బీజేపీ అధిష్ఠానం రాజ్యసభలో తమ బలం పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పరిస్థితిలో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా ఉండటాన్ని ఆ పార్టీ అంగీకరిస్తుందా అన్నది సందేహంగా మారింది. ఒకవేళ బీజేపీకి స్థానం దక్కితే రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేరు ముందంజలో ఉందని అంటున్నారు. లేదంటే ఇతర రాష్ట్రాల నాయకత్వం సూచించిన అభ్యర్థికి అవకాశం వెళ్లే అవకాశమూ ఉందని ప్రచారం జరుగుతోంది.జనసేన విషయానికి వస్తే, ఆ పార్టీకి కేటాయించే అవకాశం ఉన్న ఒకే ఒక్క స్థానానికి గట్టి పోటీ నెలకొంది. వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ పేరు బలంగా వినిపిస్తోంది. ఆయనకు అవకాశం లభిస్తే కొన్ని సామాజిక వర్గాల సమీకరణాలపై ప్రభావం పడొచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో టీడీపీలో ఆశలు పెట్టుకున్న కొందరు నేతలకు నిరాశ ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ కూడా సాగుతోంది.టీడీపీలో కూడా రాజ్యసభ టికెట్ కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లోకేశ్ కు సన్నిహితుడిగా పేరున్న కిలారు రాజేశ్ భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాజీ ఎంపీ గల్లా జయదేవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో చాలామంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో అందరికీ అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు.ఇక ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన కూడా టీడీపీ అధిష్ఠానంలో ఉందని చెబుతున్నారు. వర్ల రామయ్య, అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. ప్రాంతీయ సమతూకం దృష్ట్యా రాయలసీమ నాయకత్వానికి కూడా అవకాశం ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది. దీంతో రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే రాజ్యసభ ఎన్నికలు అధికార కూటమిలో రాజకీయ ఉత్కంఠను మరింత పెంచుతున్నాయి.

## ప్రైవేట్ భాగస్వామ్యంతో
# తెలంగాణ టూరిజం




**వరంగల్,** ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఎంపిక చేసిన పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి కోసం ప్రభుత్వం త్వరలో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్(ఈఓఐ) ఆహ్వానిస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఎంపిక చేసిన ఏజెన్సీలకు ప్రాజెక్ట్ డిజైన్లు, అంచనా ప్రాజెక్ట్ నివేదికల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఆయన అన్నారు.తెలంగాణను ప్రపంచ స్థాయిలో పోటీపడే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి, పర్యాటకాన్ని ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తిగా నిలపడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కృష్ణారావు గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో జరిగిన 'డెస్టినేషన్ తెలంగాణ – రోడ్ అహెడ్' పర్యాటక సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పర్యాటక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో ముందుకు రావాలని మంత్రి జూపల్లి ఆహ్వానించారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలతో కూడిన ప్రతిపాదనలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, ఆలస్యం లేకుండా ఆమోదాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తక్కువగా వినియోగిస్తున్న ప్రభుత్వ ఆస్తులను పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల కోసం దీర్ఘకాలిక లీజుకు ఇవ్వవచ్చన్నారు. తద్వారా పర్యాటక మౌలిక సదుపాయాల అమలు సులభతరం అవుతుందని చెప్పారు. వృత్తిపరమైన నిర్వహణ సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.వినూత్న, సృజనాత్మక పర్యాటక భావనలను తెలంగాణకు తీసుకురావాలని ప్రైవేట్ భాగస్వాములను మంత్రి జూపల్లి ప్రోత్సహించారు. కొన్ని ప్రాంతాలలో తాగునీరు, మరుగుదొడ్లు, వసతి, రెస్టారెంట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కొరవడ్డాయని చెప్పారు. మొబైల్ గ్లాస్ హౌస్‌లు, పర్యావరణ పర్యాటక సౌకర్యాలు, కాన్వాస్ టెంట్లు, ఇతర సందర్శకులకు అనుకూలమైన సౌకర్యాలతో సహా ఆధునిక పర్యాటక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని, ప్రైవేట్ పెట్టుబడిదారులకు, ఆతిథ్య నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

## జూన్ నుంచి అందుబాటులోకి
# భోగాపురం ఎయిర్ పోర్టు

**శ్రీకాకుళం,** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.

జూలై నుంచి సింగపూర్ కుఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని వారాల్లోనే ఈ ఎయిర్‌పోర్ట్ ప్రజలకు అందుబాటులోకి రానుందనే వార్త ప్రాంత ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. జూలై తొలి వారంలోనే విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జూలై 5న ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జూలై 8 నుంచి పూర్తి స్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అంతర్గతంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ప్రత్యేకతగా మారింది. జూలై 4న అల్లూరి జయంతి ఉండటంతో, మరుసటి రోజే విమానాశ్రయం ప్రారంభం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు భావోద్వేగపూరితమైన అంశంగా మారుతోంది. ఒకవైపు అల్లూరికి ఘన నివాళి, మరోవైపు ప్రాంత అభివృద్ధికి భారీ అడుగు అనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం తర్వాత విశాఖపట్నం విమానాశ్రయం భవిష్యత్తుపై కూడా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ నేవీ ఆధీనంలోని ప్రాంతంలో ఉండటంతో విస్తరణకు పరిమితులు ఉన్నాయి. ఈ కారణంగానే కొత్త అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం అవసరం చాలా కాలంగా ఉందని అధికారులు చెబుతున్నారు. భోగాపురం ప్రారంభమైతే ప్రధానంగా అంతర్జాతీయ, దేశీయ విమానాల రాకపోకలు అక్కడికే మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు కొత్త విమానాశ్రయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ సహా మరికొన్ని సంస్థలు జూలై నుంచి భోగాపురం నుంచే సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం. దీంతో ప్రయాణికులు కూడా కొత్త ఎయిర్‌పోర్ట్‌కు అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ చుట్టూ మరో రాజకీయ చర్చ కూడా మొదలైంది. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఎయిర్‌పోర్ట్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెబుతున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఈ ప్రాజెక్ట్ పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే త్వరలో కేంద్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న వార్తలతో అప్పటికీ ఆయన అదే శాఖలో కొనసాగుతారా లేదా అనే చర్చ మొదలైంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుందని భావిస్తున్నారు.

## ఉండవల్లి కొండ ప్రాంతంలో
# అదుపులోకి మంటలు
### - స్థానికులు ఆందోళన చెందవద్దన్న అధికారులు



**విజయవాడ**(ఉండవల్లి కొండల్లో అగ్గి రాజుకున్న ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులతో ఫోనులో మాట్లాడారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. సాయంత్రం అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్లు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు ప్రారంభించారు. కాలనీలు, జనవాసాల వైపు మంటలు విస్తరించకుండా అగ్నిమాపక శాఖ సిబ్బంది చూసారు. చర్చి దగ్గర్లోకి మంటలు వచ్చిన వెంటనే ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేసారు. కొండ దిగువ నివాస ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ప్రమాదం లేదని సిబ్బంది అలెర్టుగా ఉన్నారని సిఎంకు గుంటూరు జిల్లా కలెక్టర్ వివరించారు. ఉండవల్లి సమీపంలోని కుమ్మరిగుంట చెరువు వద్ద రెండు ఫైర్ ఇంజన్లను అందుబాటులో అధికారులు వుంచారు. ఫైర్ సేఫ్టీ వాహనాలు చేరుకోగలిగిన ప్రాంతం వరకు వెళ్లి పైపుల సహాయంతో మంటలు అదుపు చేసారు. ఇళ్లకు సమీపంలో మంటలు లేవని అగ్నిమాపక సిబ్బంది అలెర్టుగా ఉన్నారని తెలిపారు.

మంటలు పూర్తిగా ఆరిపోయేవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశించారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి అగ్నిమాపక వాహనాలను తెప్పించాలని ఆదేశించారు. స్థానిక ప్రజలు ఆందోళన చెందకుండా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సిఎం ఆదేశించారు.

## లోయలో పడిన కారు.. 8 మంది మృతి



**రాయ్ గఢ్:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రాయ్&ఢ జిల్లాలో కారు లోయలో పడిపోయింది. ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పోలాద్పూర్ – మహాబలేశ్వర్ రోడ్డులోని అంబెనాలి ఘాట్ వద్ద ఘటన జరిగింది. దాపోలి నుంచి సతారాకు ప్రయాణిస్తుండగా కారు లోయలో పడింది.మృతులను సతారాకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు

## అడ్మినిస్ట్రేషన్‌లో
# లోకేష్ మార్క్

**గుంటూరు,** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రభుత్వంపై విమర్శలు వచ్చే అంశాల్లో కేవలం రాజకీయ సమాధానాలకే పరిమితం కాకుండా, అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించి వెంటనే పరిష్కారం చూపించే విధానాన్ని లోకేశ్ అనుసరిస్తున్నారని అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు.ఇటీవల రాష్ట్ర స్థాయి దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మాజీ సీఎం జగన్‌ను కలిసి యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లో తమకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ దివ్యాంగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటన రాజకీయంగా చర్చకు దారి తీసింది. అయితే సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో అధికార పార్టీ ప్రతిపక్షంపై విమర్శలు చేయడం లేదా రాజకీయంగా ఎదురుదాడి చేయడం సహజం. కానీ ఈ అంశంలో లోకేశ్ వ్యవహరించిన తీరు భిన్నంగా ఉందని చెబుతున్నారు.విద్యాశాఖ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన లోకేశ్, సమస్య ఎందుకు వచ్చింది? ఎక్కడ లోపం జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఆరా తీశారని సమాచారం. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో దివ్యాంగులు ప్రతిపక్ష నేతను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారనే చర్చ సాగుతోంది. కేవలం రాజకీయ పరమైన నష్టం కాకుండా, ప్రజలకు న్యాయం ఆలస్యం కావడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు.

దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. సమస్యను రాజకీయంగా పెద్దది కాకముందే పరిష్కరించాలనే దిశగా లోకేశ్ వేగంగా స్పందించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని కొత్త తరహా పాలనా శైలిగా కూడా కొందరు అభివర్ణిస్తున్నారు.ఇప్పటికే విద్యా రంగంలో పలు మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న లోకేశ్, చిన్న చిన్న అంశాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నారని చెబుతున్నారు. గతంలో పాఠ్యపుస్తకాలలో లింగ సమానత్వానికి విరుద్ధంగా ఉన్న కొన్ని చిత్రాలను గుర్తించి వెంటనే మార్పులు చేయించిన ఘటనను కూడా ఇప్పుడు గుర్తు చేస్తున్నారు. అదే విధంగా దివ్యాంగుల సమస్య విషయంలో కూడా ఆలస్యం చేయకుండా స్పందించడం ద్వారా ప్రభుత్వంపై విమర్శలకు అవకాశం ఇవ్వకూడదనే వ్యూహంతో ముందుకెళ్తున్నారని అంటున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతిపక్షం విమర్శలు చేస్తూనే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా పరిపాలనా కోణంలో చూసి పరిష్కారం చూపడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచాలనే ప్రయత్నం లోకేశ్ చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బయోస్పియర్ రిజర్వ్ వెనుక
# 16 సంవత్సరాల కష్టం

**తిరుపతి,** మానవ మనుగడ సాఫీగా సాగాలన్నా, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా జీవవైవిధ్యం ఎంతో అవసరం. మనకు కావాల్సిన స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అన్నీ ప్రకృతి నుంచే లభిస్తాయి. కానీ, పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల వల్ల ఎన్నో అరుదైన జీవజాతులు నేడు అంతరించిపోయే ప్రమాదంలో పడ్డాయి. ఈ నేపథ్యంలో 'ప్రకృతిని రక్షించుకోవడం అంటే.. మనల్ని మనం కాపాడుకోవడమే' అనే ఉద్దేశంతో శేషాచలం అడవుల ప్రాధాన్యతపై ప్రత్యేక కథనం."ఇండియన్ స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం.. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శేషాచలం అటవీ ప్రాంతం ఏకంగా 89.40 శాతం పచ్చదనంతో అలరారుతోంది.

అడవుల అద్భుత నిర్వహణలో ఈ ప్రాంతం దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచినట్లు ఐఎస్‌ఎఫ్‌ఆర్ స్పష్టం చేసింది.జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలి. అడవులు, వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖకు సహకరించినప్పుడే మానవ మనుగడకు భరోసా కలుగుతుంది. జీవవైవిధ్య క్షీణతను అడ్డుకోవడం అనేది ఒక్కరితో సాధ్యమయ్యే పని కాదు, అది సమస్త మానవాళి ఉమ్మడి కర్తవ్యం. పర్యావరణ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో మనం చేసే ప్రతి చిన్న ప్రయత్నమూ అమూల్యమైనదే.

శేషాచలం అడవులు దక్షిణ భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైన జీవవైవిధ్య హాట్ స్పాట్ గా గుర్తింపు పొందాయి. ఈ అడవుల ప్రత్యేకతలు క్రింది విధంగా ఉన్నాయి. తూర్పు కనుమలలో భాగమైన ఈ ప్రాంతాన్ని 2010లో యునెస్కో 'బయోస్పియర్ రిజర్వ్'గా ప్రకటించింది.

ఇది ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో కలిపి దాదాపు 4,756 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. ఇందులో శ్రీవేంకటేశ్వర జాతీయ అభయారణ్యం కూడా ఉంది. ప్రపంచంలో మరెక్కడా లభించని, అంతరించిపోతున్న అరుదైన ఎర్రచందనం వృక్షాలకు ఈ అడవులు నిలయంగా ఉన్నాయి.

అలాగే ఇక్కడ దాదాపు 1,500 జాతుల వనమూలికలు (ఔషధ మొక్కలు) ఉన్నాయి. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులైన దేవాంగ పిల్లి (స్లెండర్ లోరిస్), బంగారు బల్లి, ఎలుక జింక (మౌస్ డీర్), బెట్టు ఉడుత వంటి జీవులకు ఈ అడవులు ఆవాసంగా మారాయి. వీటితో పాటు 178 నుండి 215 విభిన్న రకాల పక్షి జాతులు ఇక్కడ జీవిస్తున్నాయి.

## టీటీడీపై ఆరోపణలు
# మంచిది కాదు
### – టీటీడీ బోర్డ్ సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి** 2019 నుండి 2024 వరకు టీటీడీ లో చేయని తప్పులు లేవు. భగవంతుని పై నమ్మకం తో చెల్లించిన ముడుపులు మింగేశారు. తప్పులు మీద తప్పులు చేశారని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్రం లోనూ హిందూ దేవాలయాల పై దాడులు చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. అలాంటి పరిపాలన గతంలో ఉండేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో రకాల స్వేచ్ఛగా అందరికీ జీవించే హక్కు కల్పించింది. నిన్న తిరుపతి కొందరు స్వామీజీలు కరుణాకర్ రెడ్డి చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తే వాళ్లపై ఎదురు దాడులు చేస్తారు. కరుణాకర్ రెడ్డి మీకు ఇది కరెక్ట్ కాదు. ప్రభుత్వ పాలనపైన టీటీడీ లాంటి ధార్మిక సంస్థ పై లేని పోని ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు.

# అధికారిక ప్రకటనే ఆలస్యం



తమిళ అగ్రనటుడు, ఇళయ దళపతి విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే, ఆయన తాజా సినిమా 'జన నాయగన్' విడుదలకు అన్ని ఆటంకాలు తొలిగిపోయినట్టయింది. ఇక ఆ సినిమా విడుదల కోసం విజయ్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తున్నది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు. కాబట్టి, జూన్ 19న సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ నిశ్చయించారట. ఇప్పటికే కొన్ని ఆన్‌లైన్ బుకింగ్ యాప్స్‌లో డేట్ వచ్చేసింది. ప్రస్తుతం అధికారిక ప్రకటన కోసం అంతా ఎదురుచూస్తున్నారు. తెలుగులో బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రానికి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందినట్టు వినికిడి. మమితా బైజు కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. హెచ్ వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ పానిండియా చిత్రం తెరకెక్కింది.




# ఓటీటీలోకి ధనుష్ 'కర'..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా రూరల్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ సినిమా 'కర' థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోపే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకుంది. మే 28 (2026) నుండి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండబోతుంది. మమితా బైజు (మలయాళ 'ప్రేమలు' ఫేమ్) ఇందులో కథానాయికగా నటించగా.. కేఎస్ రవికుమార్, జయరామ్, సూరజ్ వెంజరమూడు కీలక పాత్రల్లో నటించారు. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1991 గల్ఫ్ వార్ నేపథ్యంలో సాగే ఒక పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో కరస్వామి అలియాస్ కర (ధనుష్) ఒక ప్రొఫెషనల్ దొంగ. తాను ప్రాణంగా ప్రేమించిన మల్లి (మమితా బైజు) కోసం ఆ నేర జీవితాన్ని వదిలేసి, సొంతంగా ఒక హోటల్ పెట్టుకుని బతకాలని అనుకుంటాడు. పెట్టుబడి కోసం తన ఊరిలో ఉన్న తాతల నాటి పొలం కాగితాలను బ్యాంకులో తాకట్టు పెట్టాలని ప్లాన్ చేస్తాడు. కానీ, కొన్ని అనుకోని పరిస్థితుల్లో ఆ పొలాన్ని బ్యాంకు జప్తు చేస్తుంది. దాంతో తన కుటుంబ ఆస్తిని కాపాడుకోవడానికి కర మళ్లీ దొంగగా మారాల్సి వస్తుంది. ఒకే బ్యాంకుకు చెందిన వివిధ బ్రాంచ్‌లలో బ్యాంక్ రాబరీలకు పాల్పడుతుంటాడు. ఆ తర్వాత ఏం జరిగింది అనేదే సినిమా కథ.

# యాక్షన్ మోడ్‌లోకి అక్షయ్



గత కొన్నేళ్లుగా వినోదప్రధానమైన చిత్రాలు, భావోద్వేగ కథలతో ఆడియన్స్‌ని అలరిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్ త్వరలో యాక్షన్ మోడ్‌లోకి రానున్నారు. పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో ఆయన నటించి చాలా ఏళ్లయింది. ఆ లోటును భర్తీ చేస్తూ అక్షయ్ చేస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'సముక్'. కనిష్క్ వర్మ దర్శకుడు. విపుల్ అమృత్‌లాల్ షా నిర్మాత.ఐభారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనున్న ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ 'అక్షయ్ పూర్తిస్థాయి యాక్షన్ మోడ్‌లోకి తిరిగి వస్తున్నారు. ఇది ఓ ఏలియన్ సర్వైవల్ థ్రిల్లర్. హారర్ అంశాలతోపాటు, మిలిటరీ రియలిజం కూడా ఇందులో ఉంటాయి. అంతర్జాతీయ సాంకేతిక బృందం ఈ సినిమాకోసం పనిచేయబోతున్నది. 'సముక్' భారతీయ సినీ చరిత్రలో ఇంతకు ముందు రాని ప్రయత్నం' అని తెలిపారు.

## నా శరీరంలో మార్పులు చూసి.. ప్లాస్టిక్ సర్జరీ అనుకున్నారు: అవికా గోర్

ఇటీవలే 'అగ్లీ స్టోరీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కథానాయిక అవికా గోర్ ప్లాస్టిక్ సర్జరీలు, కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు చేయించుకుందంటూ సోషల్ మీడియాలో గాసిప్స్ వినిపిస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ రూమర్లపై ఆమె స్పందిస్తూ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. తమపై వస్తున్న సర్జరీ వదంతులను అవికా పూర్తిగా తోసిపుచ్చింది. "నేను ముఖంపై ఒక చిన్న ట్రీట్‌మెంట్ తీసుకున్న మాట వాస్తవమే. కానీ, అది అందం కోసం చేయించుకున్న సర్జరీ కాదు.. కేవలం నా ముఖంపై ఉన్న పింపుల్స్ (మొటిమలు) తగ్గించుకోవడానికి మాత్రమే. దురదృష్టవశాత్తూ అది కూడా సరిగా పనిచేయలేదు" అని వెల్లడించింది. నటిగా స్క్రీన్‌పై ప్రెజెంటబుల్‌గా కనిపించడం ముఖ్యం కాబట్టి, అవసరాన్ని బట్టి అప్పుడప్పుడు పార్లర్‌కు వెళ్లి బ్లడ్ సెల్స్ క్లీనింగ్, బైఫిషియల్ లాంటి సాధారణ ఫేషియల్స్ చేయించుకునేదాన్ని తప్ప ఎలాంటి కాస్మోటిక్ సర్జరీలు చేయించుకోలేదని స్పష్టం చేసింది.

"నాకు 7 ఏళ్ల వయసున్నప్పటి నుండే మేకప్ వేసుకోవడం అలవాటైంది. నా చర్మాన్ని కాపాడుకోవడానికి సన్‌స్క్రీన్ ఎక్కువగా వాడతాను. అసలు ఒక చిన్న టాటూ వేయించుకోవాలన్నా, కనీసం హెయిర్ కట్ చేయించుకోవాలన్నా మా అమ్మ పర్మిషన్ కావాలి..



అలాంటిది అంత పెద్ద సర్జరీలు నేను ఎలా చేయించుకోగలను?" అని అవికా ఎదురు ప్రశ్నించింది. శరీరంలో వచ్చిన మార్పులు, ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ.. "నా శరీరతత్వం ఏంటంటే.. చాలా త్వరగా బరువు పెరుగుతాను. అంతే వేగంగా బరువు తగ్గుతాను. వయసు పెరిగే కొద్దీ అమ్మాయిల శరీరంలో సహజంగానే మార్పులు వస్తాయి. కానీ, నన్ను చిన్నప్పటి నుండి చూస్తున్న జనాలు ఆ మార్పులను గమనించి ప్లాస్టిక్ సర్జరీ అనుకుని పొరబడ్డారు" అని చెప్పింది. ఇండస్ట్రీలో సమంత, రష్మిక మందన్నా, పూజా హెగ్డే వంటి స్టార్ హీరోయిన్లు తమ బాడీని ఎంత పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తారో చూసి తాను ఎంతో ఇన్‌స్పైర్ అయ్యానని, వారిలాగే తాను కూడా జిమ్‌లో కఠినమైన వర్కవుట్స్ చేస్తూ సహజంగానే బరువు తగ్గానని అవికా గోర్ క్లారిటీ ఇచ్చింది.

# వారణాసి... హైదరాబాదులో మహేష్ బాబుపై పాట చిత్రీకరణ!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న వారణాసి చిత్రంపై ఓ ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన పాటను హైదరాబాద్‌లోని కాటేదాన్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఇది కేవలం ఓ సాధారణ డ్యాన్స్ నంబర్ కాదని, కథను ముందుకు నడిపించే ముఖ్యమైన పాట అని తెలుస్తోంది.ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని రాజమౌళి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పలు ప్రధాన షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో నీటి కొరత కారణంగా, ముందుగా ప్లాన్ చేసుకున్న ఓ అండర్‌వాటర్ సీక్వెన్స్‌ను కూడా విజయవంతంగా చిత్రీకరించారు.ఈ సినిమాలో ప్రియాంకా చోప్రా మందాకిని పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే సాహస యాత్రికుడిగా కనిపించనుండగా, ఓ ప్రత్యేక ఘట్టంలో శ్రీరాముడి పాత్రలోనూ కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది. విలన్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో నటిస్తున్నారు.ఈ భారీ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. అయితే, ఈ షూటింగ్ వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది.

# ఆద్యంతం సంగీతభరితంగా సింగ్ గీతం



94ఏండ్ల వయసులో ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన విభిన్న కథా చిత్రం 'సింగ్ గీతం'. భారతదేశపు తొలి మ్యూజికల్ ఫాంటసీగా రూపొందిన ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని వైజయంతీ మూవీస్ సమర్పణలో, స్వప్న సినిమా పతాకంపై నాగ్అశ్విన్ నిర్మించారు. ఒక దిగ్గజ దర్శకుడు, ఒక లెజెండరీ నిర్మాణ సంస్థ కలిసి రూపొందించిన ఈ చిత్రం ద్వారా అయాన్, అహల్య బమ్రూ, శాలిని కొండేపూడి ప్రధాన పాత్రధారులుగా పరిచయం అవుతున్నారు. జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం వైజాగ్‌లో ఈ సినిమాకు చెందిన ప్రత్యేక ఈవెంట్‌ని మేకర్స్ నిర్వహించారు. దేశంలో ఇప్పటివరకూ రాని కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందిందని, ఇంత గొప్ప సినిమాకు హీరోను కావడం తన అదృష్టమని హీరో అయాన్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల అహల్య బమ్రూ, శాలినీ కొండేపూడి ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ 'సింగీతం సినిమాకు సంగీతం అందించడం నా అదృష్టం. అరుదుగా వచ్చే అవకాశం ఇది. ఇది కంప్లీట్ మ్యూజికల్ ఫిల్మ్. అంతా మనసుపెట్టి పనిచేశాం. సింగీతంగారికోసమైనా ఈ సినిమా తప్పక అంతా చూడాలి' అని పేర్కొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com